తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 3 అక్టోబర్ 2024 | పేజీలు : 20



# కేసీఆర్ సైలెంట్ ఆపరేషన్

- రేవంత్‌ను దింపేందుకు సూపర్ స్కెచ్?
- హైడ్రా కారణంగా 10 నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత?
- కూల్చివేతలకు వెంటనే బ్రేకులు వేయాలని అదిష్టానం హెచ్చరికలు?
- ప్రస్థుత పరిణామాలు చూస్తే కేసీఆర్ సైలెంట్‌గా గేమ్ ఛేంజర్ అన్నచర్చ?
- కేసీఆర్ సైలెంట్‌గా రేవంత్‌ని దించేసే ప్లాన్ వేశారన్న భావన

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

ముసలోడే కానీ మహానుభావుడు అని ఓ సినిమాలో బ్రహ్మానందం చెప్పిన డైలాగ్ అందరికీ గుర్తుంటే ఉంటుంది.సందర్భంవచ్చిన ప్రతి సందర్భంలో యువత ఈ డైలాగ్‌ని బాగా వాడేస్తున్నారు. ఇప్పుడు తెలంగాణమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఈ డైలాగ్‌ను ఆపాదిస్తున్న ఆక్కడి విశ్లేషకులు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత గులాబీపార్టీ క్రమంగా బలహీనపడిన పరిస్ధితి తెలిసిందే! ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. కూతురు కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్‌లోజైలుకెళ్ళారు బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ టార్గెట్ చేస్తున్నా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. - మిగతా2లో

# మందు బాబులకు షాకింగ్ న్యూస్!




ఆ గ్రామస్తుల సంచలన నిర్ణయం!

ఈ నిషేధం గురించి అమలు తెలిపే బ్యానర్లు ఏర్పాటు

అక్కడ తాజాగా మద్యం పాలసీ, ఇక్కడ మద్యంఆదాయంముఖ్యం. -2లో

# కేసీఆర్ సైలెంట్ ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి

ఎక్కడా ఏ విధమైన వ్యాఖ్యలు కానీ విమర్శలు కానీ చేయకుండా సైలెంట్ చూస్తూ ఉండిపోయారు. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల మధ్యకు రాలేరా అనే స్థాయిలో సెటైర్లు కూడా కొందరు పేల్చారు.కానీ కేసీఆర్‌లో స్పందన లేదు. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తే కేసీఆర్ సైలెంట్‌గా గేమ్ ఛేంజర్‌లా మారిపోయారా? చర్చించుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఆక్రమణల పేరుతో వరుసపెట్టి భవనాలు కూల్చేస్తుంటే తెలంగాణ హైకోర్టు కూడా స్పందించకపోవడంతో ఇక దానిని అడ్డుకునేవాళ్ళే లేరన్నట్లు దూసుకుపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే మూసీనది పక్కనే ఇళ్ళు నిర్మించుకొని దశాబ్దాలుగా ఉంటున్న సామాన్య, మధ్య తరగతి ప్రజలపై దృష్టి సారించేసరికి హైడ్రాకి తొలిసారిగా ఎదురుదెబ్బ తగిలింది. మూసీవాసులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించి వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించేందుకు ప్రయత్నించగా పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారు. సాధారణంగా ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా పేద,మధ్యతరగతి ప్రజలు మౌనంగా భరిస్తూ జీవనం సాగిస్తారే తప్పఎన్నడూ బహిరంగం గా ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని వేలెత్తి చూపి విమర్శించడానికి ఇష్టపడరు. కానీ తొలిసారిగా మూసీవాసులు బహిరంగంగా సీఎం రేవంత్ రెడ్డిని తిట్టిపోస్తున్నారు. మీ పార్టీకి ఓట్లు వేసి గెలిపించినందుకు బాగా బుద్ధి చెపుతున్నారంటూ విరుచుకు పడుతున్నారు.ప్రతీ ఇంటి గోడపై ఫ్లెక్సీ బ్యానర్స్ ఏర్పాటు చేసుకుని వీధుల్లో టెంట్లు వేసుకొని సమావేశాలు పెట్టుకుంటున్నారు. రేయింబవళ్ళు ఇళ్ళకు కాపలా.కాసే పరిస్థితి దాపురించిందని వాపోతున్నారు.

హైడ్రా కూల్చివేతలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రభుత్వం తీరుని తప్పు పడుతున్నారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు కూడా రంగంలో దిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తున్నాయి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలుఅమలు చేయలేక పోయినా పరిపాలనలో ప్రజల అంచనాలు అందుకోలేకపోతున్నా ఎవరూ నోరు విప్పలేదు. కానీ హైడ్రా సామాన్య ప్రజలు తమ జోలికి వచ్చేసరికి వారు రోడ్లపైకి వచ్చి రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ తిట్టిపోస్తున్నారు. హైడ్రా కూల్చివేతలని తప్పు పడుతున్నారు ఇప్పుడు హైకోర్టు కూడా హైడ్రాకి బ్రేకులు వేసింది. ఇదే క్రమంలో రేవంత్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది.మంత్రివర్గ విస్తరణ గురించి చర్చించేందుకు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళారని ఆ పార్టీ నేతలు చెప్తున్నా ఢిల్లీ పర్యటనపై ఏదో తేడా కొడుతోందని చర్చలు ఊపందుకున్నాయి.

హైడ్రా కారణంగా కేవలం10 నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత నెల కొనడంతో హైకమాండ్ సీరియస్ అయిందని సమాచారం. కూల్చివేతలకు వెంటనే బ్రేకులు వేయాలని హెచ్చరించారట ఢిల్లీ పెద్దలు.కాంగ్రెస్ హైకమాండ్‌తో తెరవాటున కేసీఆర్ కథ నడిపారని తెలంగాణలో ఆనోటా ఈనోటా చర్చించుకుంటున్నారు.బీఆర్ఎస్ ను ఖాళీ చేయించాలని కంకణం కట్టుకున్న రేవంత్‌కి హైడ్రా పేరుతో పదవీగండం ఏర్పడటంతో షాక్ భలేఉందిగా అంటూ గులాబీ పార్టీ నేతలు నవ్వుకుంటున్నార్రట. మొత్తానికి కేసీఆర్ చాలా సైలెంట్‌గా రేవంత్‌ని దించేసే ప్లాన్ వేశారని విశ్లేషకులు చెప్తున్నారు.

# మందు బాబులకు షాకింగ్ న్యూస్!

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

ఒకరాష్ట్రంలోపాలసీ,మరో రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయమే ప్రముఖం గా ఉంటుంది. వీటన్నిటి నడుమఒక గ్రామం పూర్తిగా మద్యాన్ని నిషేధించాలని కోరుకుంది. మద్యం నిషేధం అమలు కోసం గ్రామస్తులు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఒక గ్రామం పూర్తిగా మద్యం అమ్మకాలు, వినియోగాన్ని నిషేధించింది. ఈ నిషేధానికి అనుగుణంగా,ఎవరైనా మద్యం తాగితే లేదా అమ్మితే, వారిపై రూ. 50,000 జరిమానా విధిస్తారు.ఆ నిషేధాన్ని ఉల్లంఘించిన వ్యక్తులకు, కఠినమైన శిక్షలను అమలు చేస్తారు.ముఖ్యంగా ఎవరైనా మద్యం తాగితే వారికి చెప్పులతో దండ వేస్తామని హెచ్చరించారు.

ఇది ఎక్కడో కాదు తెలంగాణలోని హైదరాబాద్‌కు అత్యంత దగ్గరలో ఉన్న ప్రదేశం. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ దగ్గర ఉన్న కిషన్ నగర్ గ్రామంలో ఈ ఘటన వెలుగు చూసింది. గ్రామంలోని పెద్దలు, యువకులు కలిసి ఈ నిషేధాన్ని అమలు చేయడానికి ముందుకు వచ్చారు.వారు గ్రామంలో ప్రశాంతత ను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం వల్ల గ్రామంలో క్రమశిక్షణ, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు భావించారు. గ్రామస్థులు ఇంతకుముందు జరిగిన గ్రామసభలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇక్కడి గ్రామస్తులు మద్యం అమ్మకం జరిపినవారికి తీవ్ర శిక్షలు అమలు చేయాలని నిర్ణయించారు. మద్యం విక్రయించే వ్యక్తులను పట్టించిన వారికి నగదు ప్రోత్సాహం కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఎవరైనా మద్యం అమ్మినట్లయితే వారి సమీపంలో విక్రయించినట్లు తెలియజేసిన వారికి రూ. 1,000 రివార్డు ఇవ్వనున్నట్లు చెప్పారు. గ్రామమంతటా ఈ నిషేధం గురించి చట్టాన్ని తెలియజేసే బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ బ్యానర్ల ద్వారా మద్యం తాగిన లేదా విక్రయించిన వారిపై విధించే జరిమానా వివరాలు, ఇతర శిక్షలు పేర్కొన్నారు.

# మంథనిలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**మంథని :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో గల మహత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా నాయకులు ఆయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి,ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ తదితరులు మాట్లాడుతు బ్రిటిష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో భారతదేశానికి వ్యాపారానికి వచ్చి ఈ దేశాన్ని



హస్తగతం చేసుకొని ప్రజలను బానిసలుగా చేసి పరిపాలన కొనసాగిస్తున్న క్రమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గాంధీజీ ఎన్నో స్వతంత్ర పోరాటాలు నిర్మించారనీ కొనియాడారు. ఈ దేశ స్వాతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహ దీక్షలు సహాయ నిరాకరణ ఉద్యమాన్నిచే చేపట్టి దేశ ప్రజలందరి ఏకతాటికి తీసుకువచ్చి ఈ దేశం నుండి బ్రిటిష్ మూకల్ని తరిమి కొట్టడంలో ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి మహాత్మా గాంధీ జి అని అన్నారు. అహింస ద్వారా ప్రపంచం శాంతి కోసం గాంధీ మహాత్ముడు ఎంతగానో కృషి చేశారు. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎంతగానో కలలుకన్నారని, ఆయన కలలను 73 ,74 సవరణల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్వరాజ్యాన్ని సహాకారం చేసిందన్నారు.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు శాంతిని నెలకొల్పడానికి కృషి చేస్తున్నారని గాంధీ ఆశయ సాధనలో ముందుకు నడిపిస్తు మంథని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీ జయంతి- లాల్ బహదూర్ శాస్త్రి జయంతి





## -ఘనంగా నిర్వహించిన తాడిబోయిన రామస్వామి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):**

మాదాపూర్ లోని స్వాతి హైస్కూల్ ఆవరణలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ...భారతదేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన నాయకులలో మన జాతిపిత మహాత్మాగాంధీ అగ్రగణ్యుడు అని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య దాస్య శృంఖలాల నుండి సత్యము, అహింసలను సిద్ధాంతాలుగా చేసుకొని సహాయ నిరాకరణ,సత్యాగ్రహం అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాడి మనకు స్వాతంత్ర్యము సంపాదించారు. మురికివాడలను శుభ్రం చేయడంతో పాటు సహపంక్తి భోజనాలు, దళితులను దేవాలయ ప్రవేశాలను చేయించి అన్ని మతాలు కులాలు ఒకటేనని చాటి చెప్పిన మానవతావాది. 20వ శతాబ్దంలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా అతనిని కేబుల్ న్యూస్ నెట్వర్క్ జరిపిన సర్వే ద్వారా ప్రజలు గుర్తించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా హింసోన్మాదం పేట్రేగిపోతున్నాయి. వీటితో ప్రాణనష్టం,ఆర్థిక నష్టముతో పాటు అభివృద్ధికి ప్రతిబంధకం ఏర్పడుతుంది. హింసావాద చర్యల పరిష్కారం దిశగా ఐక్యరాజ్యసమితి వారు మహాత్మాగాంధీ ప్రంపంచానికి అందించిన అహింసావాదాన్ని పాటించడమే ఏకైక పరిష్కారం భావించి 2007 సంవత్సరము నుండి ఆయన జన్మదినాన్ని అంతర్జాతీయ అహింసా దినోత్సవము గా ప్రకటించి అమలుచేయుచున్నారు. ప్రతి ఒక్కరూ మన మతాన్ని మనం ప్రేమించుకుంటూ ఎదుటి మతాన్ని గౌరవిస్తూ గాంధీ సిద్ధాంతాలను చిత్తశుద్ధితో పాటిస్తూ అభివృద్ధికి బాటలు వేద్దాం అని కోరారు. లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఫణికుమార్, జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికుల కు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస పరిషత్ ఆర్యభట్ట శాఖ సభ్యులు బాల్ద అశోక్,సురేందర్ రెడ్డి, యోగానందం శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వర రావు,వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి,నండూరి వేంకటేశ్వర రాజు,అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు మరియు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

## -మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**నందిగామ, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)**

మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని బుధవారం నందిగామ మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ప్రవహించి ఆవరణలో చూపిన మహాత్మా గాంధీ చిరస్మరణీయులు అని అన్నారు. ప్రపంచానికి అహింసా సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప అంబేద్కర్ సెంటర్ వద్ద మహాత్మ గాంధీ155 వ జయంతి వేడుకను స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అహింసా మార్గం ద్వారా పోరాడి స్వాతంత్రం సాధించిన మహాత్మగాంధీ అందరికీ ఆదర్శమని కార్పొరేటర్ పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సివరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు మరియు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం సివరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ, భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ...కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..గాంధీ జయంతి సందర్భంగా ప్రతిఒక్కరికి గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి వారు చెపట్టిన ఈ 90 రోజుల పాటు ఎక్కడైతే డ్రైనేజీ లీకేజీ కానీ ఓవరఫ్లో కానీ అవుతుందో వాటిని స్పెషల్ డ్రైవ ద్వారా అరికట్టి, సివరేజ్ సిస్టమ్ ను సరి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంకుడు గుంతలు కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నటువంటి రాజీవ్ గృహకల్ప లో సివరేజ్ సమస్యలు రాకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మ్యాన్ హెూల్ టు మ్యాన్ హెూల్ సిల్ట్ తొలగించి మరియు తొలగించిన సిల్ట్ ను లిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఇంకుడు గుంతల వల్ల ఉండే లాభాలు, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇంకుడు గుంతల వల్ల వచ్చే తరాలకు మనం ఏ రకంగా మంచి నీటి సరఫరా చేశామనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఇందులో భాగస్వామ్యమై, మన ఇంటి ముందు గానీ మన పరిసర ప్రాంతాలలో గానీ పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, బసవయ్య, కుటుంబరావు, కుమారి, లక్ష్మి, నర్సింహా రావు, కొండల్ రెడ్డి జీహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసింది మహాత్మా గాంధీ

## -ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...



**బాలానగర్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :**

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని హెచ్పి రోడ్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు, యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ మాజి కార్పొరేటర్ తుము శ్రవణ్ కుమార్, తూము జగదీష్, ఎల్లారావు, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాతలకు ధన్యవాదాలు

-సంఘం యూత్ కమిటీ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా

కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :

జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం తలసీనియా సిక్కిల్ సెల్ సొసైటీ సహకారంతో యూత్ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు యూత్ కమిటీ అధ్యక్షుడు పబ్బ నరేష్ కుమార్ గుప్తా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . సేకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధిగ్రస్తులకు వినియోగిస్తారని ఆయన తెలిపారు. సంఘంలో తలపెట్టే కార్యక్రమాలకు సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న సంఘం పెద్దలకు, శిబిరానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, స్థానిక నేతలకు, సంగం యూత్ విభాగానికి , మహిళా విభాగానికి ఇతర నేతలకు నరేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్ముని సేవలు చిరస్మరణీయం

-పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి...




కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :

అహింసా మార్గాన్ని ఎంచుకొని బ్రిటిష్ ప్రభుత్వాన్ని తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని అడుగుజాడల్లో నడవాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నేతలు ఆర్ భగవంతు రెడ్డి, నరసింహులు , ధర్మారావు , మారెళ్ళ శ్రీనివాస్, శ్రీధర్ పటేల్, కే వెంకటేష్ ,చంద్రయ్య, ప్రభాకర్, కిరణ్, కనక రెడ్డి, వసంత రెడ్డి, శంకర్ రెడ్డి. లక్ష్మారెడ్డి.లక్ష్మణ్ . గజేందర్ రెడ్డి.గోపాల్. శరత్ రెడ్డి, శ్రీహరి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్,రాజేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు



కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :

భారతదేశ జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధులు మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని కెపిహెచ్బి 114 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కెపిహెచ్బి రోడ్ నెం-1 లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు అట్లూరి దీపక్, షేక్ సత్తార్, కొల్లూరి శ్రీనివాస్, తెలుగు యువత నాయకుడు కాకర్ల గోపికృష్ణ, పవన్ మూర్తి, కోటి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ శాంతి అహింసలను ఆచరించి చూపించిన మహోన్నత వ్యక్తి

-భారతీయుల గుండెల్లో స్వేచ్ఛా వాయువులను నింపిన మహనీయుడు మహాత్మా గాంధీ...

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...




కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :

గాంధీ భవన్ లో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కూకట్ పల్లి లో భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి భారతీయులందరిచే ఆదరింపబడే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీ అని, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి భరతమాత దాస్య శృంఖలాలను తెంచి కోట్లాది మంది భారతీయుల గుండెల్లో స్వేచ్ఛా వాయువులను నింపిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, విశ్వమానవాళికి శాంతి, అహింసా సిద్ధాంతాలను ప్రబోధించి అవి మాత్రమే సుఖంగా, సంతోషంగా, స్థిరంగా ఉంచగలవని సందేశాన్నిచ్చి అనేక వర్ధమాన దేశాల చరిత్రలను ప్రభావితం చేసిన మహోన్నతుడు గాంధీ అని అన్నారు. జాతీయ ఐక్యత, మత సామరస్యం, సమానత్వం, అంటరానితనం నిర్మూలనం, మహిళా విముక్తి, మద్యపాన నిషేధం, నూతన విద్యా విధానం,పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంబన, గ్రామా స్వరాజ్యం, శాంతియుత సహజీవనం వంటివి ఆయన ఆలోచనలని, ఆయన ఎన్నో సేవలు, త్యాగాలు చేసినా ఎలాంటి రాజకీయ పదవులను ఆశించకుండా ప్రజా సేవకుడిగా చరిత్రలో మిగిలిపోయారన్నారు. ఈ రోజు స్వాతంత్రం అనుభవిస్తున్నామంటే అది ఆ మహాత్ముడి కృషి ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి.కుమార్ రావు, ఫిషర్ మెన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, చరణ్ కౌశిక్ యాదవ్, వచన్, ఏఎంసి చైర్మన్ శ్రీమతి కొండకింది పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రికి ప్రత్యేక స్థానం

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 120 వ జయంతి సందర్భంగా గాంధీ భవన్ లో వారి చిత్రపటానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి ముఖ్యంగా నీతి, నిజాయితీ, వ్యక్తిత్వం, త్యాగశీలతే శాస్త్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని కొనియాడారు. శాస్త్రి మూడు దశాబ్దాలకు పైగా దేశానికి సేవలందించారని గుర్తు చేశారు. ఈ వ్యవధిలో నీతికి, నిజాయితీకి, సామర్థ్యానికి ఆయన పర్యాయ పదమయ్యారు. వినయం, సహనం, దృఢచిత్తం, అద్భుతమైన అంతర్ శక్తితో కూడిన లాల్ బహుదూర్ శాస్త్రి ప్రజల మనసును అర్థం చేసుకున్న నాయకుడిగా ఎదిగారన్నారు. అంతేకాకుండా ఆయన గొప్ప దురదృష్టితో దేశాన్ని ప్రగతి బాట పట్టించారని, మహాత్మా గాంధీ బోధనలతో లాల్ బహదూర్ శాస్త్రి ఎంతగానో ప్రభావితమయ్యారని అన్నారు. గాంధీజీ విలువల వారసత్వంలో ముందుకొచ్చిన శాస్త్రి భారతీయ సంస్కృతికి సమున్నత సాంకేతంగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- రక్తదాన శిబిరానికి విశేష స్పందన :

-రక్తదానం మహాభాగ్యం.... ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :

జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆర్యవైశ్య సంఘంలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని యూత్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘంలోని గాంధీ విగ్రహానికి సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం యూత్ కమిటీ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై సంఘంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. రక్తదానం చేయడం మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఏడాదిలో కనీసం రెండు సార్లు అయినా రక్తదానం చేయడం మంచిది అన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు . ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిలో సేవా గుణం పెంపొందుతుందని యూత్ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్తా, మహిళా అధ్యక్షురాలు జయశ్రీ ,యూత్ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రమాకాంత్ తో పాటుగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ రమేష్ గుప్తా, అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గుప్తా, పూర్ణచందర్ గుప్తా ఇతర సభ్యులతో పాటుగా అవోపా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెంద్యాల నాగరాజు, ఐ వి ఎఫ్ జగద్గిరిగుట్ట అధ్యక్షుడు నాగరాజు ,సంఘం సభ్యులు , జగద్గిరిగుట్ట సీనియర్ నాయకులు ఇతర సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రేమ, సత్యం, అహింస ద్వారా ఎలా జీవించాలో తెలిపిన గొప్ప అహింసావాది మహాత్మగాంధీ



–బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :**

ప్రేమ సత్యం అహింస ద్వారా ప్రజలందరూ ఇలా జీవించాలో తెలిపిన గొప్ప అహింసవాది మహాత్మా గాంధీ అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1 వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని మహాత్మ గాంధీ కి పూలమాల వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, యువత డ్రగ్స్ కు చెడు అలవాట్లకు బానిస కావద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, గంధం రాజు, అరవింద్ రెడ్డి, అక్బర్ మగ్గం బాయ్, పొన్నం రజిత, మారుతి రేష్మ , సంధ్య మనీ, స్వరూప గౌడ్, విజయలక్ష్మి, శ్రీధర్ చారి, పొడుగు అప్పారావు, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, శ్రీకాంత్ గుప్తా, సోను, శంకర్, సతీష్ మరియు మహిళా నాయకురాలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మహాత్ముడు చూపిన శాంతి, అహింసా మార్గంలో మనందరం నడవాలి

– సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :**



మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులుఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహాత్ముని శాంతి యుత మార్గములో అడుగుజాడల్లో నడువవలసిన భాధ్యత ప్రతీ ఒక్కరికి వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల రామ కృష్ణారెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, గంగుల రాజి రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, పర్వతాలు యాదవ్, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, తడికల రాజి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మురళీ, ఇంద్ర సేనా రెడ్డి, దాకురీ అక్కిరెడ్డి, మల్లేష్ యాదవ్, దొడ్ల సాయి రెడ్డి, వీరన్న, రాజనరసింహా రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, కర్ల తిరుపతి రెడ్డి, జగదీష్, శరత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీ కాంత్,సంతోష్ గుప్త, లక్ష్మణ్ మేస్త్రీ, మహేందర్ రెడ్డి, సదానందం, సాయిబాబా, వేంకటేశ్వర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బాలశౌరి, జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, నారాయణ రెడ్డి, రంగారెడ్డి, శేఖర్ రెడ్డి, రఘు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళన చేద్దాం రైతులను కాపాడుకుందాం

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి నల్గొండ,రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల లోని మూసి నది పరివాహక ప్రాంత రైతుల సమావేశం కోసం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ ను బుధవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పరిశీలించారు.మూసి ప్రక్షాళనపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టి వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు,మూసి ప్రక్షాళన ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి వచ్చే మంచి పేరును ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అసత్యాలను ప్రచారం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన



కార్యదర్శి సత్తు మల్లేష్, అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, వేణు యాదవ్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పంజాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, కిరణ్, బద్రి, శివ, లోకేష్ రెడ్డి, జ బి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం

– కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

హయత్నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర నగర్ కాలనీ నందు రాఘవేంద్రనగర్ సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వృద్ధుల దినోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది, కార్పొరేటర్ వారి చేతుల మీదుగా సీనియర్ సిటిజెన్స్ నీ సన్మానించారుఅధ్యక్షులు నర్సయ్య సెక్రెటరీ చిన్న ,సంగీ అశోక్ ,సీనియర్ సిటిజెన్ హరినాథ్ బాబు అచ్చయ్య నాయుడు కిషన్ లింగారెడ్డి గారు,రవీందర్ రెడ్డి నరహరి ఉష విజయ మరియు సీనియర్ సిటిజెన్స్ సంగం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిషన్ భగీరథ మంచినీటి పారిశుద్ధ్యం పై శిక్షణ శిబిరం



**కల్హేర్ 2 అక్టోబర్ ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో పారిశుద్ధ్యం పై చెందిన శిక్షణ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు .ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది శిక్షణ శిబిరంలో నిపుణులు మాట్లాడుతూ పైపుల యొక్క లీకేజీ సకాలంలో గుర్తించి నీటిని కలుషితం కాకుండా ముందుగానే సర్వే నిర్వహించి ఏ ప్రాంతంలో లీకేజీ అవుతుందని గ్రహించి వెనువెంటనే కలుషిత నీరు చేరకుండా శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవడం వలన జరిగే నష్టాన్ని నివారించవచ్చు సమయ అనుకూలతను బట్టి నీటిని ఏ విధంగా అందించగలిగే విధివిధానాల ద్వారా మంచి నీటిని సరఫరా చేయగలరు కావున ప్రత్యేక శ్రద్ధ తక్షణ అవసరం కచ్చితంగా పాటించగలరు ఇట్టి శిక్షణ శిబిరంలో కల్హేర్ తహసిల్దార్ .కే .శివ. శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణ చారి ఆధ్వర్యంలో విజయవంతం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి స్థానిక నాయకులు పాల్గొన్నారు

# గాంధీజీ అందించిన పాఠాలు నేటికీ మనకు ప్రేరణాత్మకంగా నిలుస్తున్నాయి

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





**సంగారెడ్డి, అక్టోబర్ 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ / జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి క్రాంతి వల్లూరు , జడ్పీసీఈఓ జానకి రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశానికి శాంతి, అహింస, సత్యం వంటి సూత్రాల ద్వారా మార్గదర్శనం ఇచ్చారని తెలిపారు . స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నాయకత్వం దేశాన్ని గొప్ప మార్గంలో నడిపించిందన్నారు. గాంధీజీ అందించిన పాఠాలు నేటికీ మనకు ప్రేరణాత్మకంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా గాంధీజీ ఆశయాలు, ఆలోచనలు మన జీవితాలలో నేటికీ ఎంతో ప్రాముఖ్యంసంతరించుకున్నాయి. నేటి యువతకు గాంధీజీ సిద్ధాంతాలను, ఆదర్శాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. మహాత్మా గాంధీ ద్వారా వచ్చిన మార్పులు, ఆయన ఆశయాల ప్రాముఖ్యతను వివరించారు. గాంధీ చెప్పిన సత్యం, అహింస మార్గాలు మన సమాజాన్ని ఎలా సక్రమంగా నడిపించాలో చూపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ స్టేషన్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశానికి శాంతి, అహింస, సత్యం వంటి సూత్రాల ద్వారా మార్గదర్శనం ఇచ్చారని తెలిపారు . స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన నాయకత్వం దేశాన్ని గొప్ప మార్గంలో నడిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**-పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్**

**(ప్రజా జ్యోతి అక్టోబర్02/ తలకొండపల్లి)**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధివెల్జాల్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి మరియు గాంధీ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్.శ్రీనివాస్ యాదవ్, గ్రామ పెద్దలు హాజరయ్యారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాలే ఆయుధంగా దేశానికి



స్వాతంత్రం సాధించిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉంది ఆ మహాత్ముని బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం సిఎల్ శ్రీనివాస్ యాదవ్ గ్రామపంచాయతీ సిబ్బందిని గాంధీ జయంతి సందర్భంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ రఘు,కార్యదర్శి శరత్ కుమార్, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ జడ్పీ కో ఆప్షన్ ముజీబూర్ రహేమాన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కూన రవి,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,మాజీఎంపీటీసీ అంబాజీ,మాజీ ఉప్ప సర్పంచ్ అజీజ్,నాయకులు నరేందర్ గౌడ్,కూన శ్రీను,విజయ్ కుమార్,విష్ణువర్ధన్ యాదవ్,యాదయ్య,వెంకట్ రెడ్డి,శ్రీరామ్,పెంటయ్య గౌడ్,అబ్బాస్,అశోక్ గుప్తా,అరిఫ్,రాజేందర్ రెడ్డి,రాజు,కృష్ణయ్య గౌడ్, పరంధాములు,శ్రీను,లింగం,సాయి,విష్ణు,రవి,మల్లేష్,ఇస్మాయిల్,రవి అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాపూజీ ఆశయాలు అనుసరణీయం



**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**- గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):**

మహాత్మా గాంధీ ఆశయాలు అనుసరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే కాలె యాదయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సత్యగ్రహమే ఆయుధంగా, శాంతియుత మార్గంలో, భారత స్వాతంత్ర పోరాటంలో దిక్సూచిగా నిలిచి, ప్రపంచానికి అహింసా మార్గాన్ని చూపించి, పరమత సహనాన్ని ప్రబోధించిన మహనీయులు మహాత్మా గాంధీ అని అన్నారు. మహాత్మగాంధీ చూపిన అహింసా



మార్గంలో పయనిస్తూ శాంతియుతంగా జీవించడమే బాపూజీకి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. బాపూజీ ఆశయాలు అనుసరణీయమని వాటి సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పెంటయ్య గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, హనీఫ్,రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, శంకర్, పాండు గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేష్, మైనార్టీ నాయకులు చాన్ పాషా, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, ఫరీద్, లియాకత్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్

**-సామ రంగారెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా మన్సూరాబాద్ లోని ప్రభుత్వ హాస్పిటల్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యం.ఎల్.సి ఏవిఎన్ రెడ్డి గారు పాల్గొని శ్రమాధానం చేసి ఆసుపత్రి ప్రాంగణం శుభ్రం చేసారు. పారిశుధ్య కార్మికులను సన్మానించి అనంతరం ఖాదీ వస్త్రాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక



కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పోరాడుదాం హైడ్రాను వెనక్కి పంపిద్దాం

**-మీకు అండగా నేనుంటాను**
**-ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**





ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చైతన్యపురి మరియు కొత్తపేట డివిజన్ పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్నచుట్టుపక్కలకాలనీవాసులు(భవాని నగర్,ద్వారాకపురం,గణేష్ పూరి కాలనీ,ఇంద్ర నగర్,ఫణిగిరి కాలనీ,మారుతీ నగర్,వినాయక నగర్,సత్య నగర్,బృందావన్ కాలనీ వారిచే వారి యొక్క క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.అధికారులు ఏ ఒక్క ఇంటిని ముట్టుకొనియమని తెలిపారు.ఇక్కడ నివసించే కాలనీవాసులు ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని,ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని,నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని,నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసి నీళ్లను త్రాగేవారని,రాను రాను మురికి కుపంగా మారిందని,నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్ గా ఉన్నప్పుడు మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించామని,మూసి బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని,అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ నేను 50 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయిస్తే చాలామంది ఇండ్లు కోల్పోతారని తెలియజేయగా దాని నిర్ణయం వెనక్కి తీసుకున్నారని తెలిపారు.ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని తెలిపారు.లేకపోతే ఇక్కడ ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతలు అడ్డుకుంటాం అని తెలియజేశారు.ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,డివిజన్ల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,లింగాల రాహుల్ గౌడ్,సాంటి చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది మరియు పలువురు నాయకులు,కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాచకొండ కమిషనరేట్ పరిధిలో డీజే నిషేధం

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్ మరియు బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292, 293, 324, బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ వెల్లడించారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాచకొండ పరిధిలోని అన్ని జోన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు, విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.

# హెూంగార్డ్ గోపాల్ కు మెరుగైన చికిత్స

**-చికిత్సకు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది**
**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
**-ఏఐజి ఆసుపత్రిలో హెూంగార్డ్ గోపాల్ ను పరామర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

సంగారెడ్డి , అక్టోబర్ 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



మల్లాపూర్ పెద్ద చెరువు వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత సమయంలో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో హెూంగార్డ్ గోపాల్కు గాయాలు కావడంతో సంగారెడ్డి లోని ప్రముఖ ఆసుపత్రి కి తరలించడం జరిగింది . జిల్లా ఎస్పీ రూపేష్ ఆ ఆసుపత్రికి వెళ్లి హెూమ్ గార్డ్ ను పరిశీలించి అతన్ని వెంటనే గచ్చిబౌలి లోని ఏజీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. బుధవారం ఏ ఐ జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్ పరామర్శించారు. గోపాల్కు అందుతున్న చికిత్సపై వారు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డితో చర్చలు జరిపారు. గోపాల్కు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వైద్యులు గోపాల్ త్వరగా కోలుకుంటారని, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హెూంగార్డు గోపాల్కు జరిగే అన్ని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యంతో , న్యూ రో సర్జన్ డాక్టర్లతోనూ జిల్లా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు చర్చలు జరిపి, గోపాల్ ఆరోగ్య పరిస్థితిని ఆయనకు అవసరమైన అన్ని చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోపాల్ కు పూర్తి ఆరోగ్యానికి అవసరమైన అన్ని సేవలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయనకు అవసరమైన స్పీచ్ థెరపీ మరియు ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు . గోపాల్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ, ఆయన్ను పూర్తిగా కోలుకునే వరకు అన్ని సౌకర్యాలు అందిస్తామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ గోపాల్ ఆరోగ్య విషయమై ఎస్ఐ స్థాయి అధికారిచే నిత్యం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరుగుతుందని, పోలీసు శాఖ అతనికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారిణి గాయత్రి, ఏ ఐ జి ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హింసతో ఏది సాధించలేమనేది మహాత్ముని జీవిత సారాంశం

**-తెలంగాణ రాష్ట్ర సర్వ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి**

అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్2(ప్రజా జ్యోతి)



అహింసా మార్గాన్ని ఆయుధంగా మలుచుకొని భరతమాత దాస్య శృంఖలాలను ఛేదించిన జాతిపిత మహాత్మా గాంధీ నేటి యువతరానికి ఆదర్శప్రాయులని, హింసతో ఏది సాధించలేము అని ఆయన జీవిత సారాంశం అని సర్వ సేవా సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందోజు రవీంద్ర చారి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావినారాయణరెడ్డి కాలనీ ఫెస్ శ్రీ భూదాన్ భూ పోరాట కేంద్రంలో 155వ మహాత్మ గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని సర్వసేవా సంఘ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్ముని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు..ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్,చిర్ర శేఖర్,కేతరాజు నర్సింహ, దేవమ్మ,చాకలి నర్సింహ, వీరేష్, శోభన్, వినోద్ నాయక్, చిన్న,తదితరులు పాల్గొన్నారు.

# మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అండగా ఉంటా

**-ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీవాసులకు తాను అండగా ఉంటానని, కాలనీవాసులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపేట డివిజన్ పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న చుట్టుపక్కల భవాని నగర్,ద్వారాకపురం,గణేష్ పూరి కాలనీ,ఇంద్ర నగర్,ఫణిగిరి కాలనీ,మారుతీ నగర్,వినాయక నగర్,సత్య నగర్,బృందావన్ కాలనీ వారితో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ఏ ఒక్క ఇంటిని ముట్టుకొనియమని తెలిపారు.ఇక్కడ నివసించే కాలనీవాసులు ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని,ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని,నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని అందుకు తనది హామీ అన్నారు.ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసి నీళ్లను త్రాగేవారని,రాను రాను మురికి కుపంగా మారిందని నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్ గా ఉన్నప్పుడు మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించామని,మూసి బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని,అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు తాను 50 మీటర్ల బఫర్ జోన్



నిర్ణయిస్తే చాలామంది ఇండ్లు కోల్పోతారని తెలియజేయగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని తెలిపారు.ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని తెలిపారు.లేకపోతే ఇక్కడ ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతలు అడ్డుకుంటాం అని తెలియజేశారు.ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,డివిజన్ల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,లింగాల రాహుల్ గౌడ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది పలువురు నాయకులు కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరి జీవితానికి వెలుగులు

**శామీర్ పేట్, అక్టోబర్ 02,(ప్రజాజ్యోతి)**



రక్తదానం ప్రాణదానంతో సమానమని లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు అన్నారు. బుధవారం లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రక్తదానంతో మరొకరి జీవితానికి వెలుగును నింపవచ్చని తెలిపారు. సమయానికి



రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆరాధ్య బ్లడ్ సెంటర్ వారు దాతల నుండీ రక్తాన్ని సేకరించిన వారిలో 65 మంది యువకులు రక్తదానం చేసినట్లు వారు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను అభినందిస్తూ మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చూపించిన మార్గం ప్రపంచానికి ఆదర్శం

**- చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**- చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతిపిత మాహత్మ గాంధీ జయంతి వేడుకలు**

**చేవెళ్ల అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):**



మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస మార్గం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీజీ జయంతి పురస్కరించుకొని చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఎంపీడీవో హిమబిందు పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... అహింసా సిద్ధాంతంతో ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు గాంధీజి అని అన్నారు. స్వాతంత్ర సాధనలో గాంధీజీ పాత్ర మరువలేనిదని దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు.ఆ మహనీయుని అడుగు జాడల్లో యువత పయనించాలని అన్నారు. అనంతరం గ్రామ సభను నిర్వహించి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, డైరెక్టర్లు మహమ్మద్ హనీఫ్, రాములు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, బండారి ఆగి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు మల్గారి మల్లారెడ్డి, చాన్ పాషా, లియాకత్, చాకలి నారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలిశారు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



బీసీ కమిషన్ సభ్యురాలిగా నియమితులైన బాల లక్ష్మి బుధవారం ఉదయం టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం బాలలక్ష్మి గారికి ప్రత్యేక అభినందనలు మధు యాష్కీ తెలియజేశారు పార్టీలో కష్టపడ్డ వారికి ఎప్పటికీ మంచి ఫలితాలు ఉంటాయి అని అన్నారు

# దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని అర్పించిన త్యాగమూర్తి మహాత్మా గాంధీ

**-తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్**




**కూకట్ పల్లి, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :**

దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని అర్పించిన త్యాగమూర్తి మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ శాంతి, సత్యాగ్రహం, సహాయనిరాకరణ వంటి ఆయుధాలతో బ్రిటీషు వారితో చివరకంటూ పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఒక గొప్ప పోరాట యోధుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ప్రపంచానికి శాంతి అనే ఆయుధాన్ని పరిచయం చేసి, విశ్వశాంతికి బాటలు వేసారని గుర్తుచేశారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా యుద్ధమేఘాలు కమ్ముకున్న పరిస్థితుల్లో జాతిపిత మాహాత్మగాంధీ చూపిన శాంతి మార్గమే ప్రపంచ మనుగడకు మార్గమని ఆయన అన్నారు. ఈ దేశంలో పౌరులు హక్కులతో పాటు తమ బాధ్యతలను నెరవేర్చినప్పుడే ఈ దేశం అగ్రగామిగా నిలుస్తుందని చెప్పిన బాపూజీ మాటను మనమంతా పాటించాలని ఆయన సూచించారు.

## మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

-శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చు

- అధ్యక్షులు యాట వెంకటయ్య



యాదారం, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాల్ లో బుధవారం మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ సభ్యులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు యాట వెంకటయ్య మాట్లాడుతూ.. గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని ప్రతి ఒక్కరూ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా దేశం కోసం గ్రామాల అభ్యున్నతి కోసం సభ్యులంతా తమ వంతుగా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వరికుప్పల యాదగిరి, పరిపూర్ణాచారి, దావూద్, షకీల్, కోటయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- చల్లా సుమలత రెడ్డి,

-పంతం సహస్ర పటేల్



కూకట్ పల్లి, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అనిచల్లా సుమలత రెడ్డి, పంతం సహస్ర పటేల్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల పాపిరెడ్డి నగర్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంతం సహస్ర పటేల్, చల్లా సుమలత మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండగ అని అన్నారు. బతుకమ్మ అంటే పూల పండుగ అని, తెలంగాణలో దశాబ్దాలుగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. బతుకమ్మ సంబరాలు తెలంగాణ పండగల్లో పెద్దపీట వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమలత, లక్ష్మి, అరుణ, దివ్య, రత్న, భాగ్య, హేమ, స్వాతి, అర్చన, పవిత్ర, రేకమమత, సింధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలు







-బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులు చాలా ఇష్టం తో జరుపుకుంటారు

-మొదటి రోజు బతుకమ్మ సంబరాలు

మొయినాబాద్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)

భారతీయ సంస్కృతిలో వేల సంవత్సరాల నుండి వస్తున్న అనేక పండుగలలో బతుకమ్మ పండుగ ప్రత్యేకత వేరు. ఏడాదికి ఒకసారి మాత్రమే వస్తున్న బతుకమ్మ పండుగ ప్రకృతి పండుగ చెప్పుకోవచ్చు. అలాంటి బతుకమ్మ వేడుక మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి. రెడ్డిపల్లి .గ్రామంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. బతుకమ్మ పేరు చెప్పగానే తెలంగాణ సంస్కృతి వైభవం గుర్తుస్తుందని సంప్రదాయాలకు ప్రతినిధ్యానిచ్చే తెలంగాణ రాష్ట్ర ఉత్సవం బతుకమ్మ పండుగని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆడపడుచులు గొప్పగా జరుపుకునే పండుగలు బతుకమ్మ పండుగ ఒకటని తెలుస్తుంది. పూలతో చక్కగా అలంకరించి గౌరమ్మను పూజించి బతుకమ్మ ఆట పాటలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

– మొద్దు లచ్చి రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ వన్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలలో బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో దిక్సూచిగా నిలిచారు సత్యం ధర్మం ఎల్లవేళలా ఎప్పుడు ఉండాలని సత్యాగ్రహ దీక్షగా పాటించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సంబరాలు నిర్వహించుకుంటామని తెలిపారు., శాంతి, అహింస తన ఆయుధాలుగా భారత దేశానికి స్వేచ్ఛా స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత. మహోన్నత స్వాతంత్ర్య సమర యోధుడు. వారి జయంతి సందర్భంగా మహనీయునికి మనస్సుమంజలి తెలియజేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, సాయిబాబా గుడి ఆలయ చైర్మన్ పర్వత్ రెడ్డి, కాలనీ జనరల్ సెక్రెటరీ సాయిరాం, ట్రెజరర్ నరేష్, నాగరాజ్ శర్మ, నాయకులు కామేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మన్సూరాబాద్ పెద్ద చెరువు

– ఆడపడుచుల బతుకమ్మ ఆటపాటలు

-కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో తెలంగాణ సాంప్రదాయం ఎంగిలిపువ్వు బతుకమ్మ నేపథ్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వంత వ్యయంతో ఆడపడుచులకు బతుకమ్మ ఏర్పాట్లలో భాగంగా జనసంద్రంగా మారిన దృశ్యం చూసి ఎంతో మంది ఆనందపడ్డారని సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా ఆడపడుచులు ఆటపాటలతో కొనసాగింది అని ఈ సందర్భంగా అన్నారు

# పర్యావరణంపై తీసిన షార్ట్ ఫిల్మ్ విడుదల చేసిన

## -కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా స్ఫూర్తి థియా వేదుల రచన, దర్శకత్వం వహించిన టుమారో విల్ నాట్ టేక్ కేర్ ఇట్ సెల్ఫ్ అనే ఆలోచనాత్మక షార్ట్ ఫిల్మ్ ను కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి ఆవిష్కరించారు.స్ఫూర్తి థియా వేదుల వయస్సు పదిహేనేళ్ళు.చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి.పర్యావరణం పట్ల అలసత్వం వహిస్తే భవిష్యత్తులో తలెత్తే పరిణామాలపై ఈ షార్ట్ ఫిల్మ్ లో చిత్రీకరించారు.ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె భారతదేశానికి వచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యంత ప్రభావవంతమైన కార్యక్రమాలలో ఒకటైన 'స్వచ్ఛ్ భారత్ మిషన్ నుంచి స్ఫూర్తి పొందారు. స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా దేశవ్యాప్తంగా ప్రచారంగా చేసిన పరిశు భ్రత,ప్రజా బాధ్యత, పర్యావరణ పరిరక్షణ ఆమె మనస్సుపై శాశ్వత ముద్ర వేసింది.ఇది దేశవ్యాప్తంగా అవగాహన పెంచింది.లక్షలాది



మందిని బహిరంగ స్థలాల యాజమాన్యాన్ని తీసుకోవడానికి,సహజ వనరులను రక్షించడానికి ప్రేరేపించింది.స్ఫూర్తి తన చిత్రంతో ఒక శక్తివంతమైన సందేశాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించింది.ప్రతి చిన్న చర్య పర్యావరణంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుంది.ప్రకృతికి హానికరమైన చర్యలు సమాజంతో పాటు మన కుటుంబాలపైన ప్రభావం చూపుతుంది.ఈ విషయాన్ని అర్థం అయ్యేటట్లు వివరిస్తుంది ఈ షార్ట్ ఫిల్మ్. ప్రజలలో బాధ్యతను పెంచి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలా స్ఫూర్తిని ఇస్తుంది.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

## – కళ్లెం నవజీవన్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన "సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం" అనే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి హయత్నగర్ డివిజన్ లో ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించిన ప్రదేశాల పేర్లు క్రింద పేర్కొనబడినవి...హయత్నగర్ హై స్కూల్ కాష్ బాగ్ సుష్మ కార్పొరేటర్ మాట్లాడుతూ సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ, భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ అనే కార్యక్రమాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి, నామ్ కే వాస్తే గా ఉండకుండా పనులు చేయకుండా, సమస్య వున్నా ప్రతి చోట మళ్ళీ మళ్ళీ సమస్యలు తలెత్తకుండా పనులు చేయాలి అని వారు అన్నారు,అలాగే పాత వాటిని శుద్ధి చేయడమే కాకుండా,హయత్నగర్ డివిజన్ నగర శివారు ప్రాంతం కాబట్టి కొత్త లైన్స్ వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది అని కార్పొరేటర్ అధికారులతో అన్నారు, అలాగే ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు కచ్చితంగా చేసుకోకే ప్రకృతి విపత్తులు జరగకుండా ఒక మంచి పనిలో మనం కూడా భాగస్వామ్యం కల్పించుకోవాలి అని వారు



అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వాటర్ బోర్డు జి ఎం శ్రీనివాస్ రెడ్డి డి జి ఎం రాజ్ గోపాల్ మేనేజర్ రాజు , వాహిని అసిస్టెంట్ బాలు నాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగీ అశోక్ , నాయకులు అరుణ్ , సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి అడుగు జాడల్లో నడవాలి

## – ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి:

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి) :

జాతిపిత అయిన మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడవాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగుడలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. మహాత్ముడు చూపిన బాటలోనే ప్రతి ఒక్కరూ శాయ,శక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గాంధీజీ చెప్పిన మాటలను నిజం చేసేందుకు పలు రకాల అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు. ఆయన చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ



జెడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, కౌన్సిలర్లు ఆకుల మమత నందు, ఈర్లపల్లి సునీత వెంకట్ రెడ్డి, కమీషనర్ రవీంద్రసాగర్, తుర్కయంజాల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, ధనరాజ్, టోనీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

దసరా నవరాత్రుల్లో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పద్మ నాయక్ గారిచే కలిసి హస్తినపురం డివిజన్ పరిధిలోని డి.ఆర్.డి.ఎల్.కాలనీవాసుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీజయంతివేడుకలు



సంగారెడ్డి అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షరీఫ్ జాతి పిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వతంత్రం సాధించామని, ప్రతి ఒక్కరూ గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ జయంతి సందర్భంగా చేనేత ఖాదీ వస్త్రాలను జ్ఞాపకం చేసిన మాజీ ఎంపీ బీబీ పాటిల్

జహీరాబాద్ అక్టోబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )



సంగారెడ్డి జిల్లా బుధవారం నాడు నిర్వహించిన గాంధీ జయంతి సందర్భంగా మాత్మ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం చేనేత ఖాదీ వస్త్రాలను ప్రోత్సహించాలన్న గాంధీ పిలుపును జ్ఞాపకం చేస్తూ జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తో కలిసి ఖాదీ వస్త్రాలయంలో బట్టలను కొనగోలు చేసారు. బీజేపీ శ్రేణులందరు స్వదేశీ ఖాదీ వస్త్రాలను కొనగోలు చేయాలని, వారికి ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య అధికారిని సన్మానించి పేట మండల నాయకులు



పెద్దశంకరంపేట్ ప్రజా జ్యోతి

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించిన అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన విద్యాధికారి డి. వెంకటేశం గారిని పేట మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకులు ఇంచార్జ్ విద్యాధికారులను మూడు మండలాలకు ఒక్కరి చొప్పున ఇన్చార్జులను నియమించారు. విద్యార్థుల భవిష్యత్తును మరియు పాఠశాలల కు సంబంధించిన సదుపాయాలు ఏమైనా ఉంటే చేయించగలరని అన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ .%జూ% . వెంకట్ రాములు. వేణుగోపాల్ గౌడ్. సుభాష్ గౌడ్.చాకలి నారాయణ. పున్నయ్య. విట్టల్ రెడ్డి. రవి. మరియు, ఏఎన్ఎంలు. అంగన్వాడి కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు...

# జాతిపిత ఆశయాలు కొనసాగిద్దాం

**-జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ**



మెదక్ (ప్రజాజ్యోతి )

జాతిపిత మహాత్ముని అడుగు జాడలో నడుచుకుని ఆశయాలు కొనసాగిద్దామని పిఆర్ టియు మెదక్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ ఎం . సామ్యనాయక్ లు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి బుధవారం నాడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, ఎల్.మల్లారెడ్డి , జిల్లాఅసోసియేట్ తాళ్ల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సంతోష్ కుమార్ , నరేందర్ రెడ్డి , ధనంజయ్ , జనార్ధన్ హరిబాబు, పంతులు రాజు, వెల్దుర్తి శ్రీనివాస్, యాదవ రెడ్డి ,ఖదీర్ పాష, నందరం రఘు బాబు,సిద్ధిరాములు మార్గం, విక్రాంత్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛతా హి సేవా 2024 ప్రచారంలో భాగంగా ఈరోజు గాంధీ జయంతి







అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి) :

స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా SBI హైదరాబాద్ సర్కిల్ తన స్థానిక ప్రధాన కార్యాలయం మరియు చుట్టుపక్కల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించింది. SHS 2024 యొక్క మూడు స్తంభాలు (స్వచ్ఛతా కి భాగీదారి, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్రస్ సురక్షా శివిర్) రాష్ట్రంలోని లీడ్ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా సెప్టెంబర్ 14 నుండి ప్రారంభమై ఈ రోజు అక్టోబర్ 2 వరకు ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి చీఫ్ జనరల్ మేనేజర్, శ్రీ రాజేష్ కుమార్, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు మరియు ఇతర సీనియర్ అధికారులు నాయకత్వం వహించారు. సుల్తాన్ బజార్ &గుజరాతీ గల్లీలోని ఎల్‌హెచ్‌ఓ ప్రాంగణం & రద్దీగా ఉండే వాణిజ్య ప్రాంతాల చుట్టూ నిర్వహించబడిన క్లీన్‌నెస్ డ్రైవ్‌తో రోజు ప్రారంభమైంది, ఇది పరిశుభ్రమైన మరియు పరిశుభ్రమైన సమాజాన్ని రూపొందించడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అధికారులు మరియు సిబ్బంది ఈ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొన్నారు, బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యాచరణ స్వచ్ఛత (పరిశుభ్రత) సందేశాన్ని ఆకర్షణీయంగా మరియు ప్రతిధ్వనించే రీతిలో వ్యాప్తి చేసింది. రోజువారీ జీవితంలో పరిశుభ్రత మరియు పరిశుభ్రతను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారిలో అవగాహన కల్పించడం ఈ కార్యాచరణ లక్ష్యం. ఈ సందర్భంగా CGM శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా 2024 అనేది భారతదేశంలో దేశవ్యాప్తంగా పరిశుభ్రత ప్రచారం, ఇది సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2024 వరకు నడుస్తుంది. ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క 10వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది, "స్వభావ స్వచ్ఛత" యొక్క ఇతివృత్తాలను నొక్కి చెబుతుంది. పరిశుభ్రత మరియు పరిశుభ్రత యొక్క సామూహిక స్ఫూర్తిని పెంపొందించడానికి " (సహజ శుభ్రత) మరియు "సంస్కార్ స్వచ్ఛత" (సాంస్కృతిక పరిశుభ్రత). శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగాSHS కార్యక్రమాలు 57 క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్లను (CTUS) గుర్తించడం ద్వారా మురికి మరియు కష్టతరమైన చెత్త మచ్చలు (బ్లాక్ స్పాట్స్) క్లియర్ చేయడానికి మెగా క్లీనెస్ డ్రైవ్‌లుగా గుర్తించబడ్డాయి. అలాగే, ప్రాంత సుందరీకరణ మరియు మాతృభూమి రక్షణపై దృష్టి సారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "ఏక్ పెద్ మా కే నామ్" ప్రచారం కింద సర్కిల్ 15000 చెట్ల పెంపకాన్ని చేపట్టింది. శ్రీ రాజేష్ కుమార్ సఫాయిమిత్రల సేవలను అభినందించారు. సమాజానికి వారు చేసిన సేవలకు గుర్తింపుగా సఫాయిమిత్రలందరినీ ఘనంగా సత్కరించారు. సఫాయిమిత్రలు సురక్షా శివిర్‌లో భాగంగా, సఫాయిమిత్రలకు వృత్తిపరమైన ప్రమాదాల నుండి వారిని రక్షించడానికి PPEకిట్లు మరియు రక్షణ సామగ్రిని అందించారు. సఫాయిమిత్రలలో సామాజిక భద్రతా పథకాలపై అవగాహన పెంపొందించడానికి, భారత ప్రభుత్వం యొక్క వివిధ సామాజిక భద్రతా పథకాల (PMJDY, PMJJBY, PMSBY, APYమొదలైనవి) ప్రాముఖ్యతను




తెలియజేసేందుకు అక్షరాస్యత శిబిరాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాల ప్రయోజనాలను నిర్ధారిస్తుంది. వీలైనంత ఎక్కువ మంది. శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, పరిశుభ్రతను కాపాడుకోవడంలో బాధ్యత మరియు గర్వాన్ని కలిగించడమే %ూనా% లక్ష్యం అని, ఇది ఒక్కసారి మాత్రమే కాకుండా నిరంతర సాధనగా చెప్పారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ నెట్‌వర్క్-2, శ్రీ ప్రకాష్ చంద్ర బారోర్, జనరల్ మేనేజర్ నెట్‌వర్క్ 1 - శ్రీ రవి - కుమార్ వర్మ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రజారోగ్యం మరియు పర్యావరణ సుస్థిరతపై శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తాయని, పరిశుభ్రతను జీవన విధానంగా మారుస్తాయని అన్నారు. ప్రతి పౌరునికి. భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం గుర్తించిన SLBCకార్యకలాపాల కింద రాష్ట్రవ్యాప్తంగాLDMలు నిర్వహించిన 413 ఈవెంట్‌లలో 220 ఈవెంట్‌లను లీడ్ బ్యాంక్‌గా SBI నిర్వహించింది. అధికారులు, సిబ్బంది, క్లీనింగ్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులందరి భాగస్వామ్యం, ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్‌గా సక్సెస్ చేశాయి. ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్‌కు సహకరించేందుకు మరియు ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి SBI యొక్క నిబద్ధతను హైలైట్ చేసింది.

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిష్టారెడ్డి జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు

**-పంపిణీ చేసిన ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి**

నారాయణఖేడ్:

మాజీ శాసనసభ్యులు స్వర్గీయులు కిష్టారెడ్డి జయంతిని పురస్కరించుకొని వారి తనయులు ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి నియోజకవర్గానికి గతం పోటీలో చేసిన సేవలు గురించి గుర్తుచేసుకొని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సోదరులు ఈ సుధాకర్ రెడ్డి రమేష్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మామూలు యువకుడు నుంచి మహాత్ముడు అనే పేరుగాంచిన పెద్ద మహనీయుడు మహాత్మా గాంధీ





**-ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్:**

బ్రిటిష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్రం కోసం దేశ ప్రజల హక్కుల కోసం పోరాడిన విజ్ఞుడు రాజకీయవేత్త ఆయనే మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అతనికే మహాత్ముడు అని పిలుస్తారని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అబ్బెంద గ్రామంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని నూతన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం ఎమ్మెల్యే స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి జయంతి పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం 150 మంది నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానం కన్నా రక్తదానం గొప్పదని మనిషి యొక్క ప్రాణాన్ని కాపాడేది రక్తమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడాలని సూచించారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో ప్రజాధరణ అంతకు అంత పేరుతో వచ్చిందని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అయినా ప్రధాన గొంతుకయ్యారని అన్నారు, ఉన్నద వర్గాల కోసం గ్రూపులుగా ఉన్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సామాన్య ప్రజల పార్టీగా మార్చారని ఎంపీ ,ఎమ్మెల్యే అన్నారు. అనంతరం నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రమేష్ చౌహాన్, పండరెడ్డి, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి అహింస ను బోధించిన దేశం భారతావని

**-అందోలులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**అందోలు, అక్టోబరు02 (ప్రజాజ్యోతి):**



ప్రపంచానికి అహింస మార్గం పరిచయం చేసి, అందరి మనసులను గెలచి, అహింస మార్గాన్ని అనుసరించి ప్రపంచ యవనికపై స్వాతంత్ర్యం సిద్దింపజేసుకున్న దేశం భారతదేశం. అహింసను ఆచరిస్తూ, అహింస ఏ తన పోరాటానికి ఆయుధంగా మలచుకొని భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపించిన గొప్ప నాయకుడు గాంధీజీ. దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన గాంధీజీ జయంతి సందర్భంగా అందోలులో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు, యువకులు నివాలుల అర్పించారు. జోగిపేట పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు మాజీ చైర్మన్లు డి బి నాగభూషణం, మల్లికార్జున గుప్త, చాపల వెంకటేశం సార శ్రీధర్ ఖాజా పాష లు నివాళులర్పించిన సందర్భంగా అహింస సిద్ధాంతం, సత్యాగ్రహ ఉద్యమంతో మన భారత వనికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. అయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణ పల్లి గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి గ్రామస్తులు, యువకులు పూలమాలలు వేసి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. గాంధేయ మార్గం ఆచరణీయం అని, అందరూ పాటించాలని అన్నారు.

# పొలానికి విద్యుత్ కంచే.. మృతి చెందిన గేదె

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్01**



ఓ రైతు పొలానికి విద్యుత్ కంచె ఏర్పాటు చేసుకోవడంతో గ్రామానికి చెందిన మరో వ్యక్తి గేదె కంచెకు తగిలి మృత్యువాత పడింది. శివ్వంపేట మండలం బిజిలి పూర్ గ్రామానికి చెందిన డప్పు నరింలు గేదె అదే గ్రామానికి చెందిన ముత్యాలు పొలంలో బుధవారం విద్యుదాఘాతం జరిగి మృతి చెందిందని బాధితులు తెలిపారు. నష్టపోయిన తమకు న్యాయం జరిగేలా ఆదుకోవాలని బాధితులు కోరారు.

# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి



**నారాయణఖేడ్:**

జాతిపిత మహాత్మా గాంధీ 153 వ జయంతి వేడుకలను బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ సత్యాగ్రహాలతో అహింసవాదంతో భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన తీరును ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మునిగేలా మాణిక్ ప్రభు గుప్తా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటగిరి సతీష్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారం కృష్ణమూర్తి గుప్తా, ప్రధాన కార్యదర్శి దారం వీరేశలింగం గుప్తా, కోశాధికారి బాధలుగా%శీ% నగేష్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం నాయకులు ముత్యం హనుమాన్లు గుప్తా, సాంబయ్య గారి నారాయణ గుప్తా, ఆత్మకూరు చంద్రశేఖర్ రాజు గుప్తా, పంతంగి రమేష్ గుప్తా, కాటేపల్లి భూషణం గుప్తా, ఇంపాక్ట్ ప్రతినిధి సంతోష్ గుప్తా, సాయి సంగమేశ్వర్, దారం విజయ్, అర్థం కృష్ణ, కన్నయ్య గారి భూమయ్య, మిరియాల ప్రభాకర్, రత కంటి రవీందర్ గుప్తా. కోటగిరి కన్నయ్య, బూస చేతన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 01**

మంత్రి కొండ సురేఖ కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కొండ సురేఖ కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు,సురేఖ పై ట్రోల్ ని ఒక మహిళగా ఖండిస్తున్నాను,కానీ వారు ఈ రోజు సినీ ఇండస్ట్రీలో ఉన్న మహిళపై చేసిన కామెంట్స్ త్రివమైనవి,ఒక మహిళగా ఇంకొక్క మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. ఒక మంత్రిగా ఉండి ఇలా దిగజారి మాట్లడడం మంచిది కాదు అని వారు అన్నారు,ఎవరో ట్రోల్ చేస్తే అది కేటీఆర్ కు ఆపాదించడం వ్యక్తిగతంగా దూషించడం సరికాదు అన్నారు,మరి కొండ సురేఖ వ్యాఖ్యలు వల్ల కేటీఆర్ కుటుంబ సభ్యులు ఎంత బాధపడి ఉంటారు.రేవంత్ రెడ్డి మమ్మలిని కమెంట్ చేసినప్పుడు మేము మహిళలమన్న విషయాన్ని మరిచారా ? అంటూ ఎదురు ప్రశ్నించారు,,,,, వెంటనే ఆ వ్యాఖ్యన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# రక్తదానం ప్రాణదానం

-రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

-ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్:

రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడవచ్చుని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు, రక్తదానంలో 150 మంది యువకులు రక్తదానం చేశారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని, రక్తదానం చేయడం వలన నిండు ప్రాణాలు కాపాడవచ్చుని, ఎవరైనా ఆపాదన ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆ నిండు ప్రాణం కాపాడి మనిషి యొక్క విలువలను కాపాడాలని తెలిపారు, ప్రతి ఒక్కరు మానవత్వంతో పనిచేసి తోటి వ్యక్తులను ఆపదలు ఉన్నప్పుడు ఆదుకోవడమే గొప్ప మనసు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్ , వైస్ చైర్మన్ శంకర్ సెట్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేశ్ చౌహన్, పండరి రెడ్డి, శంకర్ ముదిరాజ్, మాజీ సర్పంచులు కాంగ్రెస్, కిష్టారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

-మహాత్మా గాంధీకి నివాళులర్పించిన

-తహాశీల్దార్ కమలాద్రి,,



శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 01

శివ్వంపేట కేంద్రంలొ తహశీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..గాంధీ జయంతి సందర్భంగా తహశీల్దార్ కమలాద్రి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జాతిపిత మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గంలోనే ప్రతి ఒక్కరు నడవాలివారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిషన్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజనుల పండుగ ఎంగిలిపుల బతుకమ్మ





-బహుజనుల గుండెల్లో లక్ష్మక్క

-లక్ష్మక్క అంటే బతుకమ్మ

-ఆశయాలు కొనసాగిద్దాం

-పీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి

-15 ఏళ్లుగా కొనసాగుతున్న ఊరురా బతుకమ్మ

-కొల్చారం లో బతుకమ్మ సాంగ్ రిలీజ్

కొల్చారం (ప్రజాజ్యోతి )

ఉద్యమం సమయం లో వీరులు మరణిస్తే వారు చేసిన ఆశయాలు ఎలా కొనసాగిస్తామొ అలాగే కీ!! లక్ష్మక్క ఆశయాలను సైతం సెగ్మెంట్ పరిదిలో కొనసాగిద్దామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రం కొల్చారం లో బుధవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేష్ గౌడ్ అధ్యక్షతన లక్ష్మక్క బతుకమ్మ పాటను సోమన్న గారి రవీందర్ రెడ్డి, రచన లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆది నాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఇంటికి చేరే విదంగా నాయకత్వం అంతా కృషి చేద్దామని పేర్కొన్నారు.

ఆడబిడ్డల బతుకు కోసం ఎల్లపుడు మాట్లాడే మా సతీమణి కీ!! లక్ష్మక్క ఆశయాలు కొనసాగించాలని కోరారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్,మరెల్లి అనిల్ ,సావిత్రి రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు లక్ష్మక్క అలుపెరగని పోరాటం చేసి రోడ్డుమీద వంటావార్పు ధర్నా రాస్తారోకో లు చేసిన జ్ఞాపకాలు నేటికీ మన కళ్ళ ముందు కనిపిస్తున్నాయన్నారు.ఆత్మ శాంతి కలగాలంటే ఆమె కుటుంబానికి కాంగ్రెస్ అధిష్టానం ఏ పదవి ఇచ్చినా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున సపోర్ట్ చేస్తామని బతుకమ్మ అంటే బహుజనుల పండగ, బతుకమ్మ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఎంగిలి పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సంస్కృతి అని అన్నారు. లక్ష్మక్క పదవుల కొరకు ఏనాడూ ఆశపడలేదు బహుజనులందరూ ఏకంకావాలి బహుజన రాజ్యం సంకల్పంతోటి అక్క ముందుకెళ్లేదని గుర్తు చేశారు.అక్క ఈరోజు మన మధ్య లేకుండా ఆమె చేసిన సేవలు చేసిన కొన్ని కార్యక్రమాలు గాని బహుజన్లను చైతన్యపరిచే విధంగా ఉండేవన్నారు. నియోజకవర్గంలో లక్ష్మక్క ఐదు సంవత్సరాల చిన్న పిల్లవాడి నుంచి 60 ఏళ్ళ పైబడిన వృద్ధుల వరకు లక్ష్మక్క పేరు తెలియని వారు లేరని రచనా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం ఒక ఆడబిడ్డగా నేను గర్విస్తున్నాను చిన్నప్పటి నుంచి పట్టణ వాతావరణంలో పెరిగిన అయినా బతుకమ్మ పండుగ అంటే ఎనలేని సంతోషమని సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే విధంగా మా కుటుంబ వాతావరణం నన్ను పెంచారన్నారు.భౌతికంగా అమ్మ మన మధ్యన లేకున్నా ఎప్పుడూ మా వెంటే ఉంటుందన్నారు. మరి ముఖ్యంగా బతకమ్మ పండగ వచ్చిందంటే అమ్మ ఆశయంలో ఒకటైన ఊరూరా బతుకమ్మ సంబరాలు ఆనాడు అమ్మ ఉన్న రోజు నుంచి నేటి వరకు సంబరాలను అదేవిధంగా కొనసాగిస్తున్నామన్నారు. మీ అందరి ఆశీర్వాదం నాపైన గాని మా నాన్న పైన గాని మా కుటుంబం పైన మీ అందరి ఆశీర్వాదం ఎప్పుడు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నీ బతుకమ్మ పండుగ సందర్భంగా గంగమ్మ కురువంగా గౌరమ్మ నవ్వగా అనే బతుకమ్మ పాటను మీ అందరి సమక్షంలో విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాసాయి పేట లక్ష్మణ్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,మోహినొద్దీన్,మరెల్లి అనిల్, మధుసూదన్ రెడ్డి, పంతులు సంఘామేశ్వర్, మాజీ సర్పంచ్ లు మన్నే శ్రీనివాస్, రమేష్, నర్సిములు,పాండు, సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, నాయిని లక్ష్మయ్య,రాయన్న, వెంకట్ రెడ్డి, లక్ష్మిపతి, కుమార్ గౌడ్ ,మల్లేష్,దుర్గేష్ గౌడ్,గొండ కృష్ణ, అక్రమ్,సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



-బీజేపీ న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్

జహీరాబాద్, అక్టోబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ మండల కేంద్రంలో న్యాల్ కల్ మండలంలోని భూత్ నుంబర్ 80 న్యామతబాద్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ అనంతరం వారు మాట్లాడుతూ.. అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమి కొట్టిన సమరయోధుడు అని, యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. బీజేపీ సభ్యత్వం భూత్ స్థాయిలో 240 సభ్యత్వం చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు పాండు పటేల్ మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వర్ వీరు రామ్ రెడ్డి అప్పారావ్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 01

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు,శివ్వంపేట మండల కేంద్రం హనుమాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులతో బతుకమ్మ సంబరాలు నిర్వహించి,విద్యార్థులతో ఆడి పాడిన ఉపాధ్యాయురాలు,ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అరుణ మాట్లాడుతూ,,,, తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు,విద్యార్థులతో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పిల్లల్లో ఉత్సాహం నింపడానికి తెలంగాణ సంప్రదాయంపై అవగాహన కల్పించడానికి బతుకమ్మ సంబరాలు నిర్వహించామన్నారు,

# నెంబర్ ప్లేట్ లేని వెహికల్స్ స్వాధీనం

-ఎస్సై మహిపాల్ రెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్01

నెంబర్ ప్లేట్ లేని వెహికల్స్ స్వాధీనం చేసుకున్న శివంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి,శివంపేట మండలం పెద్దగొట్టిముక్కుల సమీపంలో,మరియు గోమారం చౌరస్తా వద్ద తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణతొ కలిసి శివంపేట యస్ ఐ మహిపాల్ రెడ్డి,వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరిగింది,ఐదు వెహికల్స్ కి నెంబర్ ప్లేట్స్ లేకపోవడంతో స్వాధీన పరుచుకోవడం జరిగింది,వారి వెంట తూప్రాన్ యస్,ఐ,వెల్దుర్తి యస్,ఐ,మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు,

# పెద్ద శంకరంపేట లో ఘనంగా గాంధీ జయంతి



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

. పెద్ద శంకరంపేటలో మహాత్మ గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి మార్గం పొంది ఆయన బాటలో ప్రయాణించాలని గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రాములు, పేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి, నాయకులు ఆర్ ఎన్ సంతోష్ కుమార్, రాజేష్, సత్యం, విట్టల్ రెడ్డి రామకృష్ణ గౌడ్, రామచందర్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు....

# మహాత్ముని అడుగు జాడలో నడువాలి



-అహింస మార్గంతో భారతావనికి స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయుడు బాపూజీ

కొల్చారం (ప్రజాజ్యోతి )

అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని విశ్రాంత ఉపాధ్యాయులు సత్యసాయి సేవాస సమితి జిల్లా బాధ్యులు ర్యాగలవీరయ్య, కారోబార్ వడ్ల ప్రభాకర్ కొనియాడారు. మహాత్మ గాంధీ 155 వజయంతినిపురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్చారంలో ఘనంగా నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్నిసాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికేస్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి పొంది ఆయన బాటలో పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవన గారి శేఖర్ ,కరెంటు రాజా గౌడ్, నింగోల చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి, సంజీవరావు, నిమ్మ గళ్ళ ఆంజనేయులు, సిహెచ్ చిన్న రాములు, చింతల యాదగిరి, రాజుగారి కృష్ణ, దోమకొండ సత్యం, ఆకుల సిద్ధిరాములు, ఆశన్న గారి శ్రీశైలం , తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన డిఎస్పీ



జహీరాబాద్, అక్టోబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )

మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని ప్రధాని మోదీ పిలుపు మేరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రాంమోహన్ రెడ్డి మొక్కలు నాటారు. బుధవారం ఝరాసంగం పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంత్ అధ్యక్షతన జరిగిన స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమానికి జహీరాబాద్ డిఎస్పీ రాంమోహన్ రెడ్డి ముఖ్యఅతిథి గా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాని పిలుపుమేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం గత వారం పదిహేను రోజులుగా కొనసాగుతున్న పరిసరాలను పరిశుభ్రతను పాటిస్తున్న వారందరు అభినందనీయులని, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛమైన ప్రాణవాయువు లభించినప్పుడే డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అందుకు మనమందరం చెట్లు నాటి పచ్చని చెట్లు ప్రగతి మూలం అనే నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ జెక్కుల హనుమంత్, ఎస్సై నరేష్, స్థానిక మండల అభివృద్ధి అధికారి సుధాకర్, ఎపిఓ రాజకుమార్, ఏఎస్సై, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి ని పురస్కరించుకొని పారిశుద్య కార్మికులకు సన్మానించిన

-ప్రభుత్వ ఉపాధ్యాయులు మల్లయ్య స్వామి దంపతులు

జహీరాబాద్, అక్టోబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )

మొగుడం పల్లి మండల పరిధిలోని ధనసిరి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయు నిగా పనిచేస్తున్న ఎం.మల్లయ్య స్వామి గాంధీ జయంతి ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లయ్య స్వామి మాట్లాడుతూ రోజు కోడి కొయ్యక ముందే ఉదయాన్నే గ్రామంలోని ప్రతి వాడ, ప్రతి వీధిని శుభ్రం చేస్తూ వారి సొంత పనులను కూడా పక్కన నెట్టి వృత్తినే ధ్యేయంగా జలుబు, జ్వరం అని తేడా లేకుండా గ్రామ బాగు కోసం కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులను సన్మానించడం నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది మల్లయ్య స్వామి దంపతులు వారికి సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఉపాధ్యాయ దంపతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు



మల్లికార్జున్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాలకు అండగా ఉంటా

**-ఆర్థిక సహాయం చేసిన వెంకట్ గౌడ్ (గజిని )**

కొల్చారం (ప్రజాజ్యోతి )



మండల పరిధిలో ని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి లచ్చమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం నాడు మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మండల గౌడ సంఘం అధ్యక్షుడు అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ నాయిని సునీత వెంకట్ గౌడ్ (గజినీ) 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు ధనరాజ్. గోపాల్. సత్యనారాయణ. చింతల భాగయ్య. చలం యాదగిరి, తిమ్మక్కపల్లి నర్సింలు, తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించిన దామోదర్ రాజనర్సింహ

జహీరాబాద్, అక్టోబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )



శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక దేవస్థానం లో గల శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థమై ఆశ్రమంలో నిర్వహిస్తున్న శత చండి యాగాన్ని వారు ప్రారంభించారు. వారికి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, అనంతగిరి మాత పూలమాల శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు వైదిక పాఠశాల విద్యార్థులు పూర్ణకమందు ఘనంగా స్వాగతం పలికారు.

## రోడ్డు ప్రమాదం లో మరణించిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

మెదక్ ( ప్రజాజ్యోతి )



మెదక్ మండలం మక్తా భూపతి పూర్ గ్రామానికి చెందిన కర్రోళ మల్లేశం ఇటీవల ఘనపూర్ మండలం నాగపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయాన్నీ తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబం లో పెద్ద దిక్కు కోల్పోతే ఆ బాధ వర్ణనాతీతం అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పిల్లల్ని చదివించి ప్రయోజకులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారస మండల అధ్యక్షుడు అంజా గౌడ్,మాజీ సర్పంచ్ సుంకరి నర్సిములు, గ్రామ భారస అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, నాయకులు ఇక్బాల్, ముష్టి గంగయ్య, బండమీది దుర్గయ్య, బాలరాజ్,సోషల్ మీడియా ఇంచార్జి పోకల మహేష్, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర ఆలయంలో చోరీ



**-హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లిన దొంగ**

**-సీసీ కెమెరాలు లో రికార్డయినా దృశ్యాలు**

అల్లాదుర్గం అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి )

అల్లాదుర్గం. అల్లాదుర్గం లోని ప్రసిద్ధి చెందిన పురాతన వెంకటేశ్వరాలయం లో ఉండి పగలగొట్టి డబ్బులు ఎత్తికెళ్లిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల పోలీసుల కథనం ప్రకారం వెంకటేశ్వరాలయంలో మంగళవారం రాత్రి సమయంలో దుండగుడు దేవాలయంలోకి ప్రవేశించి హుండీ తాళం పగలగొట్టి అందులో ఉన్న నగదు సుమారు 30 వేల వరకు దోచుకెళ్లినట్ల పురోహితులు తెలిపారు. ఆలయంలో సీసీ కెమెరాలు ఉండడంతో దుండగుడు ప్రవేశించిన దృశ్యాలు సీసీ కెమెరాలు లో రికార్డయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రవీణ్ రెడ్డి విచారణ చేపట్టారు.. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి సిసి ఫుటేజ్ ఆధారంగా అల్లాదుర్గం గ్రామానికి చెందిన షాహిద్ గా గుర్తించారు. అతడు పరార్ లో ఉన్నట్లు కేసు నమోదు చేసి



దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితుని కఠినంగా శిక్షించాలని ధర్నా హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఆలయంలో కి బూట్లు ధరించి వెళ్లి దొంగ తనానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు శాంతించారు.

## గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 01



శివ్వంపేట మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీకి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు,,ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్ మాట్లాడుతూ,,,శాంతియుత మార్గంలో భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీ అని వారు అన్నారు,యువత గాంధీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలోబిస్కుందుఅంజయ్య,గౌరీశంకర్,వెంకటేష్,డి,కృష్ణమైనారి టీ నాయకుడు దావుద్,బి.నాగేష్,విక్రమ్,రాజుగౌడ్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,షేక్అలీ,సోను,శోభన్‌గౌడ్,ఆంజనేయులు,వెంకటేష్,ముత్యాలుసంతోష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని తెలిపారు.విద్య, ఆర్థిక, కుల సమానత్వంతోనే గ్రామస్వరాజ్యం సాధ్యమని అన్నారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావ్యక్తి అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న నవసమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు.



హింసావాదాన్ని విడనాడి అహింసావాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు లింగారెడ్డి, శంకర్, మోహన్ రాథోడ్, ఇస్మాయిల్,కిరణ్, రంజిత్ నాయక్, లద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి సేవే లక్ష్యం

**-ఎంబిబిఎస్ సీట్ సాధించా**

కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల పరిధిలోని వసురంతాండ గ్రామపంచాయతీ మధిర తాండ అయినా అచ్చన పల్లి తాండకు చెందిన రమావత్ లాల్యా వ్యవసాయ నేపథ్యం గల కుటుంబం అయినప్పటికీ ల్యాండ్ సర్వేయర్ గా పనిచేస్తూ చదువు పట్ల ఉన్న ఆసక్తితో తన పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాడు తండ్రి మాట జవదాటని కుమారుడిగా చదువుపై దృష్టి పెట్టి ఏదైనా సాధించాలని తపనతో రమావత్ దినేష్ రాథోడ్ వైద్య ప్రవేశ పరీక్షా నీట్ 2024లో ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా రమావత్ దినేష్ రాథోడ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వైద్యుని కావాలని, సమాజానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో సంవత్సరం పాటు కష్టపడి చదివి నీట్-2024లో 720కి 462 స్కోర్ సాధించి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల చేవెళ్ల లో ఎంబిబిఎస్ సీట్ సాధించినట్లు తెలిపారు .

# బాపూజీ కి ఘన నివాళులు





**దోమ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :**
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని సచివాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామసభ కూడా నిర్వహించడం జరిగింది. ఈ సభలో గ్రామ పచ్చదనం పరిశుభ్రత,తాగునీరు,పలు అభివృద్ది కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా ఉపాధి హామీ పనులు,బిల్లులు ఓటర్ లిస్ట్ లో జరిగిన సవరణల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఎంఈఓ వెంకట్,పంచాయితీ సెక్రటరీ రవీందర్ రెడ్డి,మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఆనంద్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,ఎర్ర సారంగి,పిఏసియస్ డైరెక్టర్ మల్లేశం మరియు లింగయ్య,లక్ష్మయ్య, అంగన్ వాడి టీచర్స్,ఏఎన్ఎం,ఆశవర్కర్లు పంచాయితీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత 155 వ జయంతి వేడుక



**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్త :**

**కొడంగల్ అక్టోబర్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :**
కోడంగల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రస్తుత పిఏసిఎస్ చైర్మన్ కటుకం శివకుమార్ గుప్తా పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జాతిపితను స్మరించుకొని జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా మాట్లాడుతూ సత్యం , అహింస అస్త్రాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయుడని కొనియాడారు . కార్యక్రమంలో కొడంగల్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు కొత్త ఎల్లయ్య గుప్తా ,మైలారం నారాయణ గుప్త , పూరి శేఖర్ గుప్తా , అన్నారం మురళి గుప్తా , ఆకుల ప్రవీణ్ గుప్తా, చిదిరి వినోద్ గుప్తా తదితర ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వివిధ గ్రామాలను సందర్శించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి

**పరిగి, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):**
పరిగి మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం ఏ కరీం బుధవారం మండల పరిషత్ కార్యాలయం తోపాటు అన్ని గ్రామ పంచాయతీలలో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సుల్తాన్పూర్ గ్రామపంచాయతిని సందర్శించి గ్రామ సభలో హాజరయ్యారు. ఆరు గ్యారెంటీలో భాగంగా సలిపూలబాట తండా, సోందేపూర్, రంగంపల్లి, రూప్ ఖాన్ పెట్, గ్రామాలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఎల్పిజి గ్యాస్ ప్రొసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ సభలో పారిశుద్ధ్యం, గ్రామ అభివృద్ధి పనుల గురించి, ప్రజా పాలన, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, జాతీయ ఉపాధి హామీ పథకం గురించి అన్ని పథకాల గురించి గ్రామ సభలో వివరించారు. మండల ప్రజా పరిషత్ పరిగి కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా గ్రామాలలో ఉన్న సమస్యల గురించి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలోని స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మన్ రేగా కు సంబంధించిన గ్రామసభ, జిపిడిపి యాక్షన్ ప్లాన్ సంబంధించిన తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది రామచంద్రయ్య గౌడ్ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ జయంతి రోజు మటన్ అమ్మడంతో వ్యక్తి పై కేసు.

**-వివరాలు తెలిపిన ఎస్ఐ అరుణ్ కుమార్**



**నవాబుపేట్ అక్టోబర్ 2( ప్రజా జ్యోతి)**
గాంధీ జయంతి పురస్కరిం నేనుచుకొని మటన్ షాప్ లో మటన్ అమ్మిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన నాగేష్ వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం పూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మటన్ షాపు నడుపుతున్నారని తెలిపారు. అక్టోబర్ 2 తేదీన బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మటన్ షాపులు మద్యం షాపులు బంద్ చేయవలసి ఉండగా ఇతను మాత్రం యధావిధిగా మటన్ అమ్మడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్న





**యాలాల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి**
యాలాల మండల్ అగ్గనూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో అగ్గనూరు గ్రామ పంచాయతీ దగ్గర అశ్వయుజ మాసం ఆరంభం అమావాస్య రోజు నుంచి బతుకమ్మ వేడుకలను 9 రోజులపాటు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు బతుకమ్మ పండుగలో మొదటి రోజైన ఎంగిలిపువ్వు బతుకమ్మను వేడుకగా జరుపుకొనున్నారు ఎంగిలిపువ్వు అనడానికి కారణం లేకపోలేదు బతుకమ్మను తీర్చడానికి వాడే పువ్వులను ఒకరోజు ముందే తెంపుకొచ్చి వాటిని వాడిపోకుండా నీళ్లలో వేసి మర్నాడు బతుకమ్మగా పేరుస్తారు అందుకే మొదటి రోజున ఇంగిలిపువ్వు అంటారు ఈరోజు నాడు తెలంగాణ పల్లెల్లో వాయనంగా తమలపాకులు తులసి ఆకులు ఇచ్చుకుంటారు అలాగే గ్రామ పారిశుద్ధ కార్మికుడిని ఘనంగా శాలువాతో పూలదండతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమాదేవి మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేందర్ వీరేశం చంద్రప్ప ఉప్పరి అశోక్ గ్రామం మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

## వివేకానంద ఇన్స్టిట్యూట్ 10వ వార్షికోత్సవం

**- పాల్గొన్న తెలంగాణ లోకాయుక్త జడ్జి కే వి రాములు**




జహీరాబాద్ అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల బుధవారం నాడు నిర్వహించిన పి వి ఆర్ గార్డెన్స్ సమీపం లోని గెస్ట్ హౌస్ లో వివేకానంద ఇన్స్టిట్యూట్ అఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ (వికాస్ )మహిళ సశక్తికరణ -నైపుణ్యాభి వృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోకాయుక్త హైదరాబాద్, విశ్రాంతి హైకోర్టు న్యాయ మూర్తి కే. వి రాములు పాల్గొని ప్రసంగిస్తు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న మహిళలు అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష తో పట్టణ మాణిక్ ప్రభు విధి కి చెందిన కొత్తకాపు లక్ష్మా రెడ్డి నెలకొల్పిన నైపుణ్యాభి వృధి సంస్థను స్థాపించి స్థానికంగా మహిళలకు ఉపాధి ని కల్పిస్తున్నారని 2023 - 24సంవత్సరంలో 180 శిక్షణ పూర్తి కావడం, నేటితో 10సంవత్సరాలు పూర్తి కావడం లక్ష్మారెడ్డి పుణ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కొత్త కాపు సురేందర్ రెడ్డి, ఏపీ ప్రైడక్టివిటీ కార్యదర్శి రాజ్ గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రఘు, పురుషోత్తం రెడ్డి, శుక్ల వర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బి. శ్రీనివాస్ శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి, మధు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని తెలిపారు.విద్య, ఆర్థిక, కుల సమానత్వంతోనే గ్రామస్వరాజ్యం సాధ్యమని అన్నారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావ్యక్తి అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న నవసమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు. హింసావాధాన్ని విడనాడి అహింసావాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి,జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు లింగారెడ్డి, శంకర్, మోహన్ రాథోడ్, ఇస్మాయిల్,కిరణ్, రంజిత్ నాయక్, లద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కలగానే మహాత్ముని ఆశయాలు






**- సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కే రాజిరెడ్డి**

దోమ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి) :

అహింస సత్యమేవ జయతే అతివకు రక్షణ పల్లెల ప్రగతి వంటివి కలగానే మిగిలిపోయాయి అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు.బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామంచాయతీ లో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మహేష్ బాబు మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య,మాజీ ఎంపీపీ రాజగోపాలచారి, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్,రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాష,మాజీ గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి చంద్ర శేకర్, మహిళ సమాఖ్య అధ్యక్షులు జ్యోతి, అంగన్వాడీ,ఆశా వర్కర్స్ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి సమావేశంలో పంచాయతీకి సంబంధించినవి వివరించారు.గ్రామపంచాయతీ 2023 జిల్లా స్థాయి అవార్డుల్లో దోమ గ్రామంచాయతీకి అవార్డ్ రావడం తో పారితోషికం కింద 2023 నవంబర్ లో వచ్చిన 10 లక్షల రూపాయల పని కి సంబంధించిన వర్క్ ప్రొసీడింగ్స్ ఎందుకు చూపలేదని మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంచాయతీ కి అవార్డ్ రావడం వల్లే జిల్లా స్థాయిలో ప్రత్యేక నిధులు పది లక్షల వర్క్ వచ్చింది అని అట్టి పనిని పాత బాడీ చేయదానికి గ్రామ సభలో తీర్మానం చేయాలని గ్రామ సభకు హాజరు అయిన అందరూ ఆమోదించారు.

## హై టె క్ సీడ్ ఇండియా కంపెనీ 5106 విత్తనాలను వాడాలి







**-అధిక దిగుబడి వస్తాయి**

మోమిన్ పెట్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)

రైతులు హైటెక్ సీడ్ ఇండియా కంపెనీ విత్తనాలను వాడితే అధిక దిగుబడి వస్తుందని జిల్లా ఇన్చార్జి భూపతిరెడ్డి అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో రైతులకు హైటెక్ సీడ్ ఇండియా కంపెనీ విత్తనాలను వాడాలని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి భూపతిరెడ్డి మాట్లాడుతూ రైతులకు అధిక దిగుబడి రావాలంటే 5106 ఆమె విత్తనాలను వాడాలని గ్రామస్తులకు మక్క పంటపై అవగాహన చేశారు గ్రామప్రజలకు సూచించారు వచ్చే సంవత్సరం రైతులందరూ అధిక దిగుబడి రావాలంటే హైటెక్ సీడ్ ఇండియా కంపెనీ విత్తనాలను వాడాలని అన్నారు దుర్గం చెరువు గ్రామంలో మొల్ల మొగులు దేవుని భూమి కౌలుకు తీసుకొని మూడు ఎకరాల పొలంలో మక్కా పంట వేశారు వారు చూసి పంట బాగుందని నిర్ధారించారు వచ్చే సంవత్సరం మా విత్తనాలను వాడి అధిక దిగుబడి సంపాదించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ పై సిసి బెడ్ నిర్మాణం పూర్తి చేయించిన కౌన్సిలర్

పరిగి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):

పరిగి మున్సిపల్ పరిధిలో ని 14 వార్డు ఖాన్ కాలనీలు డ్రైనేజీ పై సీసీ బెడ్ నిర్మాణం బుధవారం పూర్తి అయ్యిందని మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి తెలిపారు. కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలకు కాలువ పై వున్న సిసి బెడ్ నీరు ప్రవాహనికి దెబ్బ తినడంతో కాలనీలో ని వాహనాలు అటు నుంచి వెళ్ళడానికి సమస్య ఏర్పడడంతో రెండు రోజుల్లో ఈ పనులను పూర్తి చేసినట్లు తెలిపారు.



# కర్సికలం వాగులో గల్లంతైన మహిళ





**-గాలింపు చర్యలు చేపట్టిన స్థానికులు కర్ణాటక పోలీసులు**
**-పరిశీలించిన తెలంగాణ ప్రాంత యువ నాయకుడు పటేల్ గౌరీ శంకర్**

తాండూరు అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :- కర్ణాటక రాష్ట్రం కర్షికలం గ్రామ శివారులోని నదిలో బట్టలు ఉతికెందుకు వెళ్లినా ఓ మహిళ ప్రమాదవశాత్తు వాగులో పడింది. దీంతో గమనించిన స్థానికులు కర్ణాటక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మహిళా ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గంటల తరబడి వాగులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోవడంతో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని రంగంలోకి దించారు. కిలోమీటర్ల పొడవునా గల్లంతైన మహిళ బుజ్జమ్మ కోసం ప్రయత్నిస్తున్న పోలీసుల వద్దకు వెళ్లిన తెలంగాణ రాష్ట్రం ఓగిపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు పటేల్ గౌరీ శంకర్ అక్కడి పోలీస్ అధికారులతో ఆరా తీశారు. వాగులో గల్లంతైనా మహిళను రక్షించేందుకు స్థానిక యువకులు వాగులో కిలోమీటర్ల కొద్ది ప్రయాణించినట్లు గుర్తించారు. వాగులో గల్లంతైన మహిళ క్షేమంగా రావాలని ఓగిపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు పటేల్ గౌరీ శంకర్ మీడియాతో వెల్లడించారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 2 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నీ పురస్కరించుకొని గ్రామ పంచాయతీ సిబ్బంది కీ గ్రామ కార్యదర్శి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం జరిగింది.జయంతి ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డికి,గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.అహింసే తన ఆయుధంగా,సత్యమే తన శక్తిగా,చేతిలో భగవద్గీతతో దేశానికి ఊతకర్రయై నిలిచి,భారతమాత సంకెళ్లను తెంచిన జాతిపిత,మహాత్మా గాంధీని స్మరించుకుంటూ. గాంధీ జయంతిని భారతదేశం అంతట అక్టోబర్ 2.న గాంధీ జన్మించిన రోజు సందర్భంగా భారతదేశంలో గాంధీ జయంతి ఎంతో గొప్పగా జరుగుతుంది.స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రధారి అయిన గాంధీని దేశమంతా తలచుకుంటుంది.స్వాతంత్రోద్యమంలో అహింస,శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటన్ పాలనను ముగించారు.భారతదేశ చరిత్రలోనే ఇది అరుదైన ఘట్టం.ప్రపంచవ్యాప్తంగా గాంధీ చెప్పిన అహింసా,శాంతి,న్యాయం,సమానత్వం అనే ఉద్యమాలను ప్రేరేపించింది.గాంధీ జయంతి సందర్భంగా మనం గాంధీని తలుచుకుంటూ మన స్నేహితులకు,బంధువులకు చౌడపూర్ మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఉమ్మడి కులకచర్ల మండల మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ కే.ఉమాపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకలి యాదయ్య,బి.వెంకటేష్,సన్యాసి కృష్ణయ్య,తొంబ చిన్నయ్య,కుమ్మరి రామకృష్ణ,దండు రామకృష్ణ,బోయిని బాల్ రాజ్,నర్సింహ,మధుచారి,యాదయ్య,లాలు,గ్రామ పెద్దలు పరిగి శ్రీను,గూడెం ప్రభు,గౌరీ శంకర్,మహేష్,అంగన్వాడీ టీచర్ అపర్ణ,కల్పనా,కార్యదర్శి రాజిరెడ్డి,కారాబోర్ నరేష్,విజ్జు,గ్రామ సిబ్బంది శీను,చెందు,మిగతా సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు

తాండూరు అక్టోబర్ 2 ప్రజాజ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఘన నివాళు లు అర్పించారు. అనంతరం స్థానిక సిబ్బంది మహాత్మా గాంధీ కి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్న నవీన్ రెడ్డి



తాండూర్ అక్టోబర్ 2 ప్రజాజ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇట్టి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరు కానునట్లు క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక నాయకులతో పాటు మండల ప్రజా ప్రతినిధులు అభిమానులు హాజరు కావాలని వారు కోరారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సుమరుగా 80 మందితో స్వచ్ఛతా హీ సేవ



చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల మున్సిపాలిటీ సిబ్బంది తో మరియు ఛైర్ పర్సన్,కౌన్సిలర్లతో అంగడి బజార్ లోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సుమారుగా 80 మంది తో కలిసి బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా దీనిపై మున్సిపాలిటీలోని పలువురు ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. పలు వార్డులలో పెద్ద ఎత్తున సమస్యలు ఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేస్తున్నారు. కాగా తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సుమరుగా 80 మందితో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం చేపట్టేందుకు అక్కడ సమస్యలు ఎంత పెద్ద ఎత్తున కనబడ్డాయో, ఎంత చెత్తను చేరవేశారో అంటూ ఈ కార్యక్రమం ఫోటో షూట్ కోసమా లేక అభివృద్ధి కోసమా అంటూ పలువురు షెట్టర్లు వేస్తున్నారు. దీనిపై కమీషనర్ మున్సిపాలిటీ ప్రజలకు సమాధానం చెప్పాలని పలువురు ప్రజలు కోరుతున్నారు..

## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత


**-రామకోటి రామరాజు**

రాయపోల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. తెలుగు వారందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి అందిచే పండుగ, మన సాంస్కృతి సాంప్రదాయాలు తెలిపే పండుగ, మన బతుకమ్మ పండుగ అన్నారు. 9రోజుల పాటు ఆటపాటలతో మహిళందరు ఊరు వాడ అనే తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొనే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.

# గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలతో ఘన నివాళి

-మహాత్ముల సేవలు మరవద్దు: సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

రాయపోల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి



మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రాలను అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యక్రమంలో బుధవారం నాడు ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ మహనీయులు మన దేశానికి ఎంతో సేవ చేశారని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. మాజీ ప్రధాని నేటి నాయకులకు ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు, నిష్కలంక దేశభక్తుడు, నిజాయితీకి నిలువుటద్దం, దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.

# హనుమంతరావు తన తీరును మార్చుకోవాలి



సిద్దిపేట(చిన్నకోదూరు) ప్రజాజ్యోతి:

చిన్నకోదూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేత మైనపల్లి హనుమంతరావు లేదన్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం అతి తక్కువ కాలంలో పూర్తి చేస్తే బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు దక్కుతుందన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై హనుమంతరావు ఆరోపణలు చేయడం మానుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, పానుగంటి రమేష్ ,పంపరు కనకయ్య ,గొల్లపల్లి, రాజశేఖర్ రెడ్డి ఘోరమైన శరత్ బాబు, గోస్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో హెల్తీ ఇండియా ఫెస్టివల్







-తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమే బతుకమ్మ సంబరాలు

-పాఠశాల చైర్మెన్ శ్రీధర్,

-డైరెక్టర్ శ్రీవిద్య

తాండూర్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి :-

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కనుల పండుగగా జరుపుకునే బతుకమ్మ సంబరాలలో భాగంగా తాండూరు పట్టణం ఆదర్శనగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో హెల్తీ ఇండియా ఫెస్టివల్ కార్యక్రమంతో పాటు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించామని పాఠశాల చైర్మెన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆరోగ్యం, సామాజిక బాధ్యతలు , సాంకేతిక పరిజ్ఞానము వంటి అంశాల పట్ల పూర్తిస్థాయి పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. అంతే గాకుండా ప్రతినెల పాఠశాలలో నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా హెల్తీ ఇండియా కార్యక్రమంతో పాటు ఆరోగ్య పరిరక్షణ, వ్యాయామం ఆహారపు అలవాట్లు, నిద్ర, యోగ, అనాటమీ తదితర అంశాలను ప్రతి విద్యార్థి కూడా అనుసరించేలా అవగాహన కల్పించామన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా ఉండేందుకుగాను బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను తెలియపరుస్తూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్న మన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు. అదేవిధంగా విద్యార్థినిలు మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మల వద్ద పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ కథ ,విశిష్టత, ఆచారాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ విజయ్, సి బ్యాచ్ ఇంచార్జి ఇర్ఫానా, ప్రైమరీ ఇన్చార్జ్ పూజ ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అనిత ,ఏవో మురళీధర్ రెడ్డి ,పిఈటిలు వెంకటేష్, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవనం ప్రారంభం

-వర్చువల్ గా ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈఓ ఎ. మణిమేకలై

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :




సిద్దిపేట జిల్లా కేంద్రంలోని యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవనాన్ని బుధవారం వర్చువల్ గా ముంబై కార్యాలయం నుండి ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి, సీఈవో ఎ. మణిమేకలై. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు, సిద్దిపేట రీజనల్ మేనేజర్ వికాస్, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ డైరెక్టర్ రాజలింగం మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సమస్త అద్దె భవనంలో కొనసాగిందన్నారు. నేడు ఎకరం స్థలంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన సొంత భవనంలోకి మారడం జరిగిందన్నారు. 8 సంవత్సరాలుగా సిద్దిపేట నియోజకవర్గంలోని 5000 మంది గ్రామీణ ప్రాంత నిరుపేద యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జ్యూటు బ్యాగుల తయారీ, మగ్గం వర్క్స్, టైలరింగ్, బ్యూటీపార్లర్, సెల్ ఫోన్ సర్వీసింగ్,కంప్యూటర్ ట్యాలీ, , సీసీ టీవీ రిపేర్, కంప్యూటర్ హార్డ్ వేర్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు . శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు చూపించడం జరుగుతుంది అన్నారు. అర్హులైన వారికి బ్యాంకు రుణ సదుపాయాలు కల్పిస్తామన్నారు. శిక్షణ సమయంలో ఉచితభోజనంతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో నజీమ్,నాగరాజు, స్వప్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

# ఏంగాలి భూదయ్య మరణం చాలా బాధాకరం

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది రాజు

తొగుట అక్టోబర్02 (ప్రజా జ్యోతి ):



మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎంగాలి భూదయ్య చిన్న తనంలో ఆనారోగ్యంతో అకస్మాత్తుగా మరించడం చాలా బాధాకరం అని వాళ్ళ కుటుంబ సభ్యులను ఓదార్చి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబొయిన అనిల్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశం సీనియర్ నాయకులు ఒలపు నారాయణ,రాములు షఫీ NSUI మండల అధ్యక్షులు బెజ్జనబోయిన ప్రవీణ్ గ్రామ పార్టీ అధ్యక్షులు మిద్దె సంతోష్ ,మరియు స్వామి, ప్రశాంత్,సాజిద్,పిట్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి నోరు జాగ్రత్త



- మైనంపల్లి పై చర్యలు తీసుకోవాలని తొగుట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు
- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి)::

మైనంపల్లి గుండాగిరి దాదాగిరి కి భయపడేది లేదని, హరీష్ రావు, కె టి ఆర్ లను విమర్శిస్తే సహించేది లేదని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హెచ్చరించారు..మంగళవారం మల్లన్న సాగర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు చేసిన వ్యాఖ్యలను ఈసందర్భంగా తీవ్రంగా ఖండించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ విషయమై రైతుల పక్షాన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు మాట్లాడగానే సిద్దిపేట లో గుండాగిరి లెక్క వొచ్చి రుణమాఫీ అయిందని మైనంపల్లి హంగామా చేశారని, నేడు మూసీ బాధితుల పక్షాన హరీష్ రావు మాట్లాడుతుంటే మల్లన్న సాగర్ గ్రామాల్లో పర్యటిస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నరన్నారు. హరీష్ రావు బాధితుల పక్షాన పోరాటం చేస్తుంటే, మైనంపల్లి రేవంత్ రెడ్డి మెహర్బానీ కోసం ఏజెంట్ గా పనిచేస్తున్నాడని విమర్శించారు. మల్లన్న సాగర్ బాధితుల గురుంచి మైనంపల్లి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉన్నదన్నారు.. ప్రతిపక్షల లో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ కు ప్రాజెక్టు లకు వ్యతిరేకంగా మాట్లాడారు, ఇదేనా పరిహారం అన్నారు కదా, నేడు అధికారంలోకి వొచ్చి 9 నెలలు గడిచినా పైసా సహాయం చేసారా అని ప్రశ్నించారు..మీ హాయంలో ప్రాజెక్టుల బాధితులు ఎన్ని కష్టాలు పడ్డారో ప్రజలకు తెలుసన్నారు.. సాధ్యమైనంత వరకు సహాయం చేసే ప్రయత్నం చేశామని, మీరు అధికారం లో ఉన్నారు కదా.. మాటల్లో కాకుండా చేతల్లో తుక్కాపూర్, తొగుట తదితర గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్, పరిహారం ఇవ్వాలన్నారు.. హైడ్రా గురుంచి గొప్పలు చెబుతున్న మైనంపల్లి ముందు హైడ్రా ను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు మధుయాష్కి, కాంగ్రెస్ మిత్ర పక్షం ఎం ఐ ఎం పార్టీ కి సమాధానం చెప్పాలన్నారు.. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పదవులు అనుభవించి, నాడు కె టి ఆర్ కళ్ళు మొక్కిన మైనంపల్లి నేడు నోటికి వొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటన్నారు.. కెసిఆర్ హయాంలో మీ ఇంట్ల నుండి ఇచ్చారా అని మాట్లాడిన మైనంపల్లి మీ హయాంలో రుణమాఫీ మీ ఇంట్లనుండి ఇస్తున్నారా సమాధానం చెప్పాలన్నారు.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ సుతారి రమేష్ లు మాట్లాడుతూ మైనంపల్లి ఏ అర్హత తో ఇక్కడికి వొచ్చి మాట్లాడుతున్నారని వారు ప్రశ్నించారు.. గతంలో నగర భహిష్కరణకు గురైన మైనంపల్లి గుండాగిరి సిద్దిపేట జిల్లాలో సాగదన్నారు.. హైడ్రా గురుంచి హైదరాబాద్లో కూల్చివేతల వద్దకు వెళ్లి మాట్లాడాలని వారు డిమాండ్ చేశారు..ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలన్నారు.. ఈసందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, కె టి ఆర్ లపై అనుచితంగా, రెచ్చగొట్టే విధంగా మాట్లాడటంతో పాటు హత్య చేస్తామని మాట్లాడిన మైనంపల్లి పై చర్యలు తీసుకోవాలని తొగుట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు.. కార్యక్రమం లో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ లు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు సుభాష్ గౌడ్, భైరగౌడ్, ఎల్లం, అనిల్, మహేష్, భాస్కర్ గౌడ్, బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటేష్, కనకరాజు, గణేష్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.



# తిగుల్ లో అసంపూర్తిగా భవనాలు

- నత్తనడకనా పల్లె దవఖాన పనులు
- నిరుపయోగంగా గ్రంథాలయం
- నిధుల కోరతతో ముందుకు సాగని దేవాలయ పనులు

జగదేవపూర్:అక్టోబర్02(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో అభివృద్ధి భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. గతంలో నిర్మించిన భవనాలు పూర్తి చేయకపోవడం వల్ల నిరుపయోగంగా మారాయి. సదరు కాంట్రాక్టర్ లు పనులు పూర్తి చేయడం నిర్లక్ష్యం వహిస్తున్న పట్టించుకునే అధికారులు కరవయ్యారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో పలు అభివృద్ధి భవనాల కోసం నిధులు మంజూరు చేశారు. గ్రంథాలయ భవనం పూర్తి అయిన ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా పడి ఉంది. ప్రస్తుతం ఆ భవనంలో రేషన్ దుకాణం కొనసాగుతుంది. పనులు నాసిరకంగా చేయడం వల్ల కింద బండలు కుంగిపోయాయి. అలాగే పల్లె దవఖాన నిధులు మంజూరు కాగా గతేడాది పనులు ప్రారంభించారు. నేటికి నిర్మాణ పనులు పూర్తి కాక మధ్యలో ఆగిపోయింది. ఆ భవనం పనులు చివరిదశలో ఉండగా ఆగిపోయింది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే శ్రీ వేణుగోపాలస్వామి పునరుద్ధరణ పనులు నిలిచిపోయి మూడేళ్ళు దాటుతున్న దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో భక్తులకు దైవ దర్శనం లేకుండా పోయింది. సదరు కాంట్రాక్టర్ నిధులకోరత మూలంగా పనులను



మధ్యలోనే నిలిపివేశారు. ఫంక్షన్ హాల్ భోజనశాల నిర్మాణం కోసం నిధులు ఉన్నా పనులు ప్రారంభించడం లేదు. దీంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుని పూర్తి చేయాలని కోరుతున్నారు. శిథిలావస్థలో భవనాలుతిగుల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వన్ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉండగా ఈ సారి అంగన్వాడీ కేంద్రాన్ని మహిళ భవనంలోకి మార్చారు. దీంతో అంగన్వాడీ కేంద్రం భవనం కూల్చివేసి కొత్త భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే గతంలో పశువైద్యశాలగా ఉన్న భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉంది. దీన్ని కూల్చివేయాలని కోరుతున్నారు.

# బూదయ్య మరణించడం చాలా బాధాకరం

-మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు



తొగుట, అక్టోబర్2(ప్రజాజ్యోతి):

ఎంగలి బూదయ్య మరణించడం చాలా బాధాకరమని తాజా మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తుల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన ఎంగలి భూదయ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున RVM ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎంగలి బూదయ్య మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ, 2500 ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో నాయకులు కత్తుల రమేష్, పెజ్జనమైన శ్రీను, ఇప్ప శ్రీను, సందీప్, ప్రశాంత్, భాస్కర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# జప్తిలింగారెడ్డి లో విధి దీపాలు అందజేసిన

-మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి



తొగుట అక్టోబర్02 (ప్రజా జ్యోతి ):

మండల పరిధిలోని జప్తిలింగారెడ్డి పల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలమేరకు 80 విధి దీపాలు అందజేశారు.ఈ సందర్భాగా వారు మాట్లాడుతు బతుకమ్మ, దసరా పండగను పురస్కరించుకొని విధి దీపాలు అందించడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేలాద్రి.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి. మాజీ సర్పంచ్ సిలువేరి రాంరెడ్డి.యెన్న%శీ% భూపాల్ రెడ్డి.లక్ష్మారెడ్డి. యెన్నం కొండల్ రెడ్డి. బట్టు తిరుమల్. ఎన్నం మహిపాల్ రెడ్డి. యెన్నం రవీందర్ రెడ్డి. కోదండ ఎల్లం. బట్టికాడి స్వామి కోదండ కర్ణాకర్ తోపాటు పాటు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:**

సిద్ధిపేట జిల్లా కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి, గోపికృష్ణ కౌన్సిలర్లు మహేందర్ సాకీ ఆనంద్ రియాజుద్దీన్ మార్క సతీష్ గౌడ్ గయాజుద్దీన్ మున్నా సాంబమూర్తి కవిత వనజ సంతోష తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఊరూరా గ్రామ సభలు



**జగదేవపూర్, అక్టోబర్02(ప్రజాజ్యోతి)**

గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయల్లో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ద్వారా పారిశుధ్య నిర్మూలన పనుల చర్యలు చేపట్టినట్లు వివరించారు. అలాగే చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు అని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలని కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, తహశీల్దారు కృష్ణమోహన్, ఏఓ వసంతరావు, శ్రీనివాస్, కార్యదర్శులు ప్రవీణ్, నాగరాజు, భాను, తిరుపతి, మమత, మల్లేశం, రాజగోపాల్, సతీష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## భూదయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

**తొగుట అక్టోబర్02 (ప్రజా జ్యోతి):**

అనారోగ్యంతో మరణించిన మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన ఎంగలి భూదయ్య కుటుంబానికి అండగా ఉంటామని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. అనారోగ్యం తో బాధపడుతూ ఆర్వీఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తెల్లవారు జామున భూదయ్య మరణించడం జరిగింది..వెంకట్రావుపేట లో ఆయన మృతదేహనికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో నాయకులు బండారు స్వామి గౌడ్,పిట్ల వెంకటయ్య, బెజ్జనమైన శ్రీనివాస్, ఎర్రోళ్ల చంద్రం ఎంగలి రాములు, పాత్కుల బాలేష్, పిట్ల వెంకటేష్, ఆంజనేయులు, ,సుతారి రాంబాబు, శంకర్, స్వామి, షాధుల్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**హుస్నాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద గురువారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని చూపారని అన్నారు. ప్రపంచానికే అహింసను బోధించిన వ్యక్తిగా మహాత్మా గాంధీని కొనియాడారు. సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం అన్నారు. మీలో బలహీనత భయాన్ని పెంచుతుంది ఆ భయం మీలో మీకే తెలియని అపనమ్మకాన్ని పెంచుతుందని మహాత్మా గాంధీ తెలిపారని అన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఆయన సూచించిన అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, బంక చందు, చిత్తారి రవీందర్,



ఎండి హాసన్, కోమటి సత్యనారాయణ తో పాటు పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**హుస్నాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గురువారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహింస శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన వ్యక్తి



మహాత్మా గాంధీ అన్నారు. హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ప్రవసించి ఆచరణలో చూపిన మహాత్మా గాంధీ చిరస్మరణీయులు అన్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ కౌన్సిలర్ లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి వ్యాఖ్యలపై మండిపడ్డ సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:**

ప్రశాంతంగా ఉన్న సిద్దిపేటకు కాంగ్రెస్ పార్టీ నేత మైనంపల్లి హనుమంతరావు వచ్చి చిల్లర వాఖ్యలు చేస్తే సహించేది లేదని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మూసీనది పరివాహక ప్రాంతాన్ని సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలు చేస్తుందని విమర్శించారు. హైడ్రో పేరుతో పేద ప్రజల ఇల్లులను కూల్చి వేయడంతో పేద ప్రజలు రోడ్డున పడ్డారన్నారు. పేద ప్రజలు ఇబ్బంది పడుతుంటే అటువైపు సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు చూడడం లేదన్నారు. మైనంపల్లి హనుమంతరావు దమ్ముంటే సిద్దిపేటకు నిధులు తీసుకవస్తే



స్వాగతిస్తామని అన్నారు . మైనంపల్లి సిద్దిపేటపై అక్కస్సుతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు . ఏ హెూదా లేని నాయకుడు సిద్దిపేటకు వస్తే అతనికి పోలీసులు ఎలా భద్రత కల్పిస్తారు? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం మైనంపల్లి హనుమంతరావు పై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో నాయకులు అరవింద్ రెడ్డి, భూపేష్, సాయన్నగారి సుందర్, నందిని శ్రీనివాస్, సయ్యద్, నవీన్, పయ్యావుల శ్యామ్ యాదవ్, పెరిక నాగరాజు, రమేష్, కొర్తివాడ లక్ష్మణ్, గుజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో రఘునందన్ రావు పై అసభ్య ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

-మెదక్ పార్లమెంట్ బిజెపి ఎస్సీ మోర్చా ఇన్చార్జి మంకిడి స్వామి

రాయపోల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖల పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా అసత్య ప్రచారాలు చేసే వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని మెదక్ పార్లమెంట్ బిజెపి ఎస్సీ మోర్చా ఇన్చార్జి మంకిడి స్వామి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం బేగంపేటలో ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ వచ్చారు. నియోజకవర్గానికి మంత్రి సురేఖ మొదటిసారిగా వచ్చిన సందర్భంగా చేనేత నూలుపోగు దండను సోదరా భావంతో అక్క మీకు చేనేత నూలుపోగు దండ మెడలో వేయొచ్చు అని అడిగి మరీ ఎంపీ రఘునందన్ రావు మంత్రి కొండా సురేఖ మెడలో వేశారు. చేనేత కార్మికుల సమస్యలను తెలిసే విధంగా చేనేత నేతన్నలు నేసిన నూలు పోగుదండ వేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ ఫోటోను సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో ప్రచారం చేస్తున్నారు. ప్రచారం చేసే వ్యక్తులు మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ల డీపీలు పెట్టుకున్న వ్యక్తులే కావడం, అయిన వాళ్ళు ఇద్దరు ఖండించకపోవడం బాధాకరం. దుబ్బాక నియోజకవర్గ చేనేత కార్మికుల సమస్యలను పద్మశాలి, బీసీ మహిళ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్తే పరిష్కారం లభిస్తుందని ఉద్దేశంతో చేనేత నులుపోగు దండ ఎంపీ వేసారన్నారు. కనీసం ఒక బీసీ మహిళ మంత్రి అని కూడా చూడకుండా అసభ్యపదజాలంతో సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ లు వారి పార్టీ సభ్యుల తప్పుడు ప్రచారాన్ని నివారించాలని అలాగే ఎంపీ రఘునందన్ రావు, మంత్రి కొండా సురేఖలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు తీగల చంద్రం, వంజరి సంతోష్ కుమార్, దాచేపల్లి శంకర్, కుతాడి యాదగిరి, తిగుళ్ళ స్వామి, ఆంజనేయులు, తిప్పని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి జయంతి వేడుకలు నిర్వహించిన

-దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

రాయపోల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి

దుబ్బాక నియోజకవర్గం దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి నిరంతరం పేద ప్రజల కష్ట సుఖాలలో అండగా నిలిచేవాడిని నియోజకవర్గంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి జయంతి సందర్భంగా రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలిపేట రామలింగారెడ్డి జీవితం మొత్తం నిరుపేదల కోసమే జీవించారని, ఆయన గన్ను పట్టి నక్సలైట్ ఉద్యమం చేసిన పెన్ను పట్టి జర్నలిస్టుగా వార్తలు రాసిన అలాగే రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే పదవి చేసిన పెత్తందారుల వైపు కాకుండా పేద ప్రజల వైపే ఉండి బడుగు బలహీన వర్గాల రాజకీయంగా ఎదగాలని కోరుకునే వ్యక్తి సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. రామలింగారెడ్డి మన మధ్య లేకపోయిన ఆయన ఆశయాలు మా గుండెల్లో ఉన్నాయన్నారు.కాబట్టి నిరంతరం పేద ప్రజలకు తోడుగా ఉంటూ రాజకీయంగా పదవులలో ఉన్న లేకున్న ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మల్లేశం, నాయకులు శ్యామల కుమార్, మధుసూదన్ రెడ్డి,భాస్కర్,స్వామి,దాసరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంగిలిపూల బతుకమ్మ

తొగుట అక్టోబర్02 (ప్రజా జ్యోతి):

ఎంగిలి పూలతో..తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మను తంగేడు పూలు, గునుగు, తామర, చామంతి, బంతి వంటి పూలతో చేస్తారు. అయితే ఎంగిలి పూల బతుకమ్మను తయారు చేయడానికి ముందు రోజే పూలు తెచ్చి నీళ్లలో వేసి ఉంచుతారు. పువ్వులు ఇలా నిద్ర చేయడంతో వీటిని ఎంగిలి పూలు అంటారు. ఇంటి పెద్దలకు పూజించి కొంచెం భోజనం చేసి.. ఇలా తెచ్చిన పువ్వులతో తొలిరోజు గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. భోజనం చేసిన తర్వాత బతుకమ్మను తయారు చేయడం వల్లనే ఎంగిలి పూల బతుకమ్మ అని పేరు వచ్చిందని చెప్పుకుంటారు. తొలి రోజు వేడుకల్లో నువ్వులు, నూకలు, బియ్యంపిండితో తయారు చేసిన వంటలను గౌరమ్మకి నైవేద్యంగా పెడతారు. ఇలా మొదటి రోజు బతుకమ్మను పూజించడం వల్ల మంచి జరుగుతుందని నమ్ముతారు.



# గాంధీజీ జయంతి సందర్భంగా

వెంకట్రావుపేటలో గ్రామసభ



తొగుట అక్టోబర్02(ప్రజాజ్యోతి)

గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వెంకట్రావు పేట గ్రామ పంచాయతీ కార్యాలయల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ద్వారా పారిశుధ్య నిర్మూలన పనుల చర్యలు చేపట్టినట్లు వివరించారు. అలాగే చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు అని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలని కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది రాజు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమానికి. పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయకులు పాతుకుల వెంకటేశం మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు మాజీ ఉపసర్పంచ్ గణేష్ అనిల్ బండారు స్వామి గౌడ్ ఓలపు నారాయణ నారాయణ పోతరాజు రవీందర్. రాములు సంతు పాతుకుల బాలేష్ కల్లెపు రాజు ఎండి షఫీ ప్రవీణ్ ప్రశాంత్ వడ్డేశేఖర్ పిట్ల వెంకటేశం ప్రజాప్రతినిధులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సౌండ్ బాక్స్ లు అందజేత

చిన్నకోడూరు ప్రజాజ్యోతి:



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కేంద్రంలోని బీసీ కాలనీ ప్రజలకు ప్రముఖ వ్యాపారవేత్త వంగరాజేశ్వర్ రెడ్డి సొంత ఖర్చులతో రూ. 20 వేల రూపాయల విలువగల సౌండ్ బాక్స్ లను అందజేశారు. సౌండ్ బాక్స్ లను బుధవారం కాలనీ ప్రజలకు వి ఆర్ ఆర్ టీం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమం లో వి ఆర్ ఆర్ టీం సభ్యులు పరక పల్లి అశోక్ ఇ ట్టబోయినవిష్ణు. తడకపల్లిఅశోక్. రాగులబాలకిషన్. రాగిరివిజయ్. చెరుకుహరీష్ ఇ ట్టబోయినశివ విజయ్, బైన మల్లేశం ఉప్పర వేణు సంతోష్ పెసరి శీను ఇట్టబోయిన సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

రాయపోల్ అక్టోబర్ 2 ప్రజా జ్యోతి



మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు అని, అహింస మార్గంతో విదేశీ కబంధ హస్తాల నుండి భారతదేశానికి విముక్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ ఎంతో ఉందని ఎంపీడీవో పి. బాలయ్య అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకొని రాయపోల్ మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ వద్ద మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం కిషన్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సీసీ కిష్టయ్య, వివోఏ నర్సింలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు తావులేదు

**-కేటీఆర్ పై కొండాసురేఖ వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే సతీష్**

**హుస్నాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన ఆరోపణలు ఆక్షేపణీయమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మంత్రి హెూదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కొండా సురేఖకు కేటీఆర్ పై చేసిన ఆరోపణలపై న్యాయ పరంగా ముందుకు వెళ్తామని, కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థుల మీద దాడికి వాడుకోవడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని అభివర్ణించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, రాజకీయ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోవద్దనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించాలని, బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా ఇతర మహిళలపై ఇలా అసంబద్ధ వ్యాఖ్యలు చేయవద్దని హితువు పలికారు. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదని, తిరిగి భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలకు ఆస్కారం ఇవ్వకూడదని, వ్యవస్థలో ఉన్న లోటు పాట్ల గురించి మాట్లాడాలి తప్ప, సమాజానికి ఆదర్శంగా ఉండాలే తప్ప ఇలా మంత్రి చేసిన ఆరోపణల వల్ల కేటీఆర్ కుటుంబ సభ్యులు బాధపడతారని అర్థం కాలేదా, తోటి మహిళగా మీరు ఆలోచించారా అని ప్రశ్నించారు. బాధ్యత గల పదవిలో ఉండి మంత్రి సురేఖ బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.

## మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 02:**

అలంపూర్ మార్కెట్ యార్డు ప్రాంగణంలో బుధవారం రోజున మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగి దొడ్డి ఉప్పరి దొడ్డప్ప మరియు వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శనగపల్లి రుక్మానందరెడ్డి, మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీకాంత్,మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అడ్డాకులలో గాంధీ జయంతి రోజు చికెన్ విక్రయాలు

**పట్టించుకోని అధికారులు, పోలీసులు**

**అడ్డాకుల, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

భారతదేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన రోజున అడ్డాకుల మండల కేంద్రంలో జోరుగా మాంసం విక్రయాలు కొనసాగాయి. దీనిని అరికట్టాల్సిన అధికారులు, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామానికి చెందిన కొంతమంది అడ్డాకుల పోలీసులకు సమాచారం అందించగా కానిస్టేబుల్ ఒకరు వచ్చి దుకాణాలను మూయించి వెళ్ళిపోయారు. కానిస్టేబుల్ వెళ్ళిపోయిన ఐదు నిమిషాలకు మళ్లీ యధావిధిగా దుకాణాలు తెరిచి మాంసం విక్రయాలు కొనసాగించారు. గాంధీ జయంతి రోజు మాంసం దుకాణాలు తెరిచి విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పర్యావరణ హితమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది








**-మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు హాజరు**

**-గాంధీ జంక్షన్ సుందరీకరణ పనులకు శిలాఫలకం ఆవిష్కరణ**

**-ఎల్లమ్మ చెరువు వద్ద మానవ వ్యర్థ శుద్ధి కేంద్రం ఏర్పాటు**

**-హుస్నాబాద్ లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

పర్యావరణహితమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ అభివృద్ధిలో భాగంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో గాంధీ విగ్రహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ జంక్షన్ సుందరీకరణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ వారికి 5 స్కూటీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మొత్తం సమీపంలో ప్రియదర్ గ్రీన్ ఎన్విరాన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎకరం స్థలంలో కోటి పది లక్షల అభయంతో మానవ వ్యర్థాల శుద్ధికరణ ప్లాంటును ప్రారంభించినట్లు తెలిపారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్లాంట్ లోపల మొక్కలు పెంచి ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని అన్నారు. నిండిన సెప్టిక్ ట్యాంకులోని వ్యర్థాలతో ఎరువు తయారు చేయడమే ఈ శుద్ధి ప్లాంట్ లక్ష్యం అన్నారు. అనంతరం మున్సిపాలిటీ సిబ్బంది దాదాపు 113 మందికి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కమిషనర్ మల్లికార్జున్, టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మా రవీందర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రవికుమార్, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన సంస్కృతి సంప్రదాయాలు మరింత ముందుకు తీసుకెళ్లాలి







**-మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు**

**-పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు**

**-పాల్గొన్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మరింత ముందుకు తీసుకెళ్ళేలా మహిళలు బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. పట్టణ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ నేపథ్యంలో మహిళలు సామూహికంగా బతుకమ్మ ఆడుతూ పూలను పూజిస్తూ పండుగ జరుపుకుంటారని అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో వేడుకలు మొదలై తొమ్మిది రోజులపాటు మహిళలు బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగతో బతుకమ్మ పండుగ ముగిస్తుందని అన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకోవాలని సూచించారు.

# పోరాడుదాం ప్రజాస్వామిక తెలంగాణకై



**గద్వాల్( ప్రజాజ్యోతి) అక్టోబర్ 02:**

గద్వాల జిల్లా కేంద్రంలో స్మృతి వనంలో వివిధ ప్రజా సంఘాలు నాయకులు కరపత్రం విడుదల. చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..అక్టోబర్ 9న జరిగే తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భావ సదస్సు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ బాధ్యులు శంకర ప్రభాకర్ సంఘం ఏర్పడి నేటికీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 9 వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అవిర్భవ సదస్సును మేదావులు ప్రజాస్వామికవాదులు రైతులు ప్రజలు విద్యార్థులు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిస్తు సంగం ఏర్పడిన నాటి నుండి ప్రజా సమస్యలపై నిరంతరం కొట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కీలక భూమిక పోషించి రాష్ట్రాన్ని స్వతంత్ర రాష్ట్రంగా సాధించడం సాధించుకున్న తెలంగాణ నాడు మళ్ళీ ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టి ఇబ్బందులకు గురి చేసింది,ప్రజాలు కోరుకున్న తెలంగాణ కాదని ఇది దొరల చేతుల్లో బంధింపబడ్డ ప్రజా స్వామిక తెలంగాణకు పిలుపు నిచ్చారు. నేడు ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడ ప్రసమస్యలను గాలికి వదిలీ ప్రజలను విధ్వంసం చేసే హైడ్రాలాంటి పనులకు పూనుకుంది. ఇది కేవలం పేదల కొరకే తప్ప బడాబాబుల జోలికి వెళ్ళదు పేదల కట్టుకున్న ఇళ్ళకరిదును ప్రభుత్వమే ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి. సుభాన్,నాగిరెడ్డి టీపీఎఫ్.విద్యార్థి నాయకులు నాగరాజు,స్వామి,సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తదితరు పాల్గొన్నారు.




# నేటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**-ఈ నెల 13 వరకు రోజుకో రూపంలో దర్శనమివ్వనున్న వాసవి మాత**

**-శరన్నవ రాత్రుల ఏర్పాట్లు పూర్తిఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు**

**కల్వకుర్తి అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి పట్టణంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచిప్రారంభంకానున్నాయి.9 రోజుల పాటు అమ్మవారికి ఘనంగా పూజలు జరుగుతాయి. వాసవి మాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులకు రోజుకో రూపంలో దర్శనమిస్తారు.వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఫౌండర్ ట్రస్టు చైర్మన్ జూలూరి రమేష్ బాబు దేవి శరన్నవరాత్రి ఉత్సవకమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాస్ లు,ఇతర అనుబంధ సంఘాఏర్పాట్లు పూర్తి చేశారు.. .నవరాత్రి ఉత్సవాలలో ఈ నెల 3 వాసవి మాత గజలక్ష్మి అవతారములో భక్తులకు దర్శనం ఇస్తారు.నిర్వాహకులు అమ్మవారిని గజ లక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరిస్తారు .ఈ నెల 4 వాసవి మాత ధనలక్ష్మి అవతారంలో భక్తులను అనుగ్రహించను%శీ%ది. 5 శనివారం నాడు అన్నపూర్ణ దేవి,ఈ నెల ఆరు ఆదివారం రాజరాజేశ్వరీ దేవి రూపంలో ,నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా 7 వరోజు న లలితాదేవి గా 8వ రోజు బాలాత్రిపుర సుందరి దేవి గా ,9 వ రోజు సరస్వతీ దేవి గా వాసవి మాత భక్తులకు దర్శనం ఇస్తారు ఈ నెల 10 దుర్గ దేవిగా అమ్మవారు దర్శన ఇస్తారు.అలాగే నిర్వహకులు చండీ యాగం నిర్వహించనున్నారు.11 శుక్రవారం నాడు మహిషాసురమర్ధిని దేవి అమ్మవారికి అల%శీ%కరించనున్నారు ,12 న వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అలంకరణలో వాసవి మాతను అలంకరిస్తారు.చివరి రోజు ఈ నెల 13 న అమ్మ వారి శోభాయాత్ర కార్యక్రమాన్ని భారీ ఎత్తున కార్యక్రమ%శీ% నిర్వహిస్తారు..కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.నవరాత్రి వేడుకల్లో వాసవి క్లబ్,ఆవోప, ఆర్య వైశ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయనున్నారు.. ప్రతి ఒక్కరూ వాసవి మాత అనుగ్రహం పొందాలి...ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ జూలూరి రమేష్ బాబు... శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో నవరాత్రులు ఘనగా నిర్వహిస్తామని ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ జూలూరి రమేష్ బాబు పేర్కొన్నారు.పట్టణంలోని ఆర్యవైశ్యుల తో పాటు పట్టణ ప్రజలు వాసవి మాత నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని ఆయన కోరారు..శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో పాల్గొని వాసవి మాత అనుగ్రహాన్ని ప్రతి ఒక్కరూ పొందాలని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు భక్తులను కోరారు.... శరన్నవ రాత్రులకు ఏర్పాట్లు పూర్తి....ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంప శ్రీనివాసులు దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంప శ్రీనివాసులు పేర్కొన్నారు.తొమ్మిది రోజులపాటు కన్నుల పండుగగా జరిగే జరిగే వాసవి మాత నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు లను పూర్తి చేశామని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.





## మంత్రి కొండా సురేఖకు జరిగిన అవమానం

**-తెలంగాణ యావత్ మహిళాలకు జరిగిన అవమానం**

**- మంత్రి కొండా సురేఖకు హరీశ్ రావు,కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**-సోషల్ మీడియా రవి**

**గద్వాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 02:**



రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మీద సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌పై టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి తీవ్రంగా స్పందించారు. రవి వ ా ట ్ ల ా డ ు త ూ ా . . సురేఖపై ట్రోలింగ్ చేసింది ముమ్మాటికి బీఆర్ఎస్ కార్యకర్తలే అన్నారు. సురేఖను ట్రోలింగ్ చేసిన వివరాలను కాంగ్రెస్ కార్యకర్తలు సేకరించి రాష్ట్ర వ్యాప్తంగా స్టేషనల్లో కేసులు పెట్టనున్నమని జంగా ధరూర్ రవి మీడియా ద్వారా తెలిపారు.సమాజంలో అవగాహన లేని సన్యాసులుగా బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన మతిస్థిమితం లేని విధంగా మహిళా మంత్రిగా ఉన్న మహిళా అనే భయం లేకుండా బిఆర్ఎస్ నేతలకు ప్రవర్తిస్తున్నారని,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఇటువంటి వాటిని చూస్తూ ఊరుకోరన్నారు.ఇలాంటి దమాక్ లేని చేష్టలకు పాల్పడుతున్న వారిని జైలుకు పంపించే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు గానీ తాను ఊరుకున్నే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు.వెంటనే బిఆర్ఎస్ నేతలు కేటీఆర్,హరీశ్ రావు ఈ అంశంపై స్పందించి సోషల్ మీడియాను కంట్రోల్ చేసుకొని మంత్రి కొండా సురేఖకి క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నుంచి డబ్బులు తీసుకున్న వారే ఇలాంటి ట్రోలింగ్ చేశారని,కొండా సురేఖపై ట్రోలింగ్ జరగడంపై హరీశ్ రావు ఒక ట్వీట్ పెట్టి వదిలేయడం కాదని, క్షమాపణ చెప్పాల్సిందే, బిఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత మీ పార్టీ సోషల్ మీడియా కోసం చాలామందిని నియమించుకొని తప్పుడు పోస్టులు పెడుతున్నారని,ఇలాంటి తప్పుడు రాతలు,వెకిలి చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మహిళా నాయకులను కించపరిచే ప్రయత్నం చేస్తే తప్పకుండా మూల్యం చెల్లించవలసి వస్తుందని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

**-బిజెపిరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్**

**-సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన బిజెపి నాయకులు**

**కల్వకుర్తి అక్టోబర్ 2( ప్రజా జ్యోతి):**



చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కల్వకుర్తి బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జయప్రకాశ్ నడ్డా పిలుపుమేరకు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీన దేశవ్యాప్తంగా బిజెపి నాయకులు కార్యకర్తలు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళు లర్పించి అనంతరం చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని పార్టీ ఆదేశించిందని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేతను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, రవి గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో గాంధీ జయంతి వేడుకలు



**అడ్డాకుల, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు, ఆజం, బాలయ్య, డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, నాయకులు గోవుల బాలరాజు, బొక్కల పల్లి రవీందర్ రెడ్డి, కొటాల వేఘనాథ్, పరశురాములు, ప్రేమ్, మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

**-మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్**

**-ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



సమాజంలో ప్రతి ఒక్కరు హింస మార్గాన్ని వీడి అహింసా మార్గంలో జీవనం కొనసాగించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని పాత బజార్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు ద్వేష రాగాలు వీడి సమాజంలో హింస మార్గంలో కాకుండా అహింసా మార్గంలో జీవనం కొనసాగించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ పేర్కొన్నారు. అదేవిధంగా హింస మార్గాన్ని వీడి అహింసా మార్గంలో స్వాతంత్రం వచ్చే విధంగా మహాత్మా గాంధీ పోరాటాలు కొనసాగించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని తద్వారా సమాజంలో హింస మార్గం ను వీడి అహింస మార్గంలో ఏదైనా సాధించవచ్చు అని దేశ ప్రజలకు మహాత్మా గాంధీ మంచి సందేశాన్ని ఇచ్చారని ఆయన జయంతి సందర్భంగా వివరించారు. నివాళులర్పించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అమినుద్దీన్, శంకర్ మాదిగ నరేష్ తదితరులు ఉన్నారు

## తొలి రోజు 56 మంది ఎస్జీటీ అభ్యర్థుల సర్టిఫికేట్లు వెరిఫికేషన్ పూర్తి





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో నోటిఫై చేసిన 141 (ఎస్ జి టి) సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు గాను తెలంగాణ డీఎస్సీ లో 1:3 ప్రకారం అర్హత పొందిన అభ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు తొలి రోజు 56 మంది అభ్యర్థుల సర్టిఫికేషన్ వెరిఫికేషన్ బుధవారం సాయంత్రానికి పూర్తి అయిందని డీఈఓ గోవిందరాజులు తెలిపారు.ఎస్జిటి తెలుగు మీడియంలో 125 పోస్టులకు గాను 1:3 లో 354 మంది, ఎస్జిటి ఉర్దూ మీడియంలో 16 పోస్టులకు గాను 19 మంది అభ్యర్థులను 1:3 నిష్పత్తి ప్రకారం పిలువగా బుధవారం తొలి రోజు ఎస్ జి టి తెలుగు మీడియంలో 50 మంది అభ్యర్థులు, ఎస్జిటి ఉర్దూ మీడియం లో 6 మంది అభ్యర్థులు తమ తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు.నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 5వ తేదీ వరకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ జరగనుందని, ఉత్తీర్ణులైన అభ్యర్థుల్లో 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ కు మెరిట్ ఆధారంగా ఇప్పటికే అభ్యర్థుల మొబైల్ ఫోన్స్ కు సమాచారం అందించారని, వెరిఫికేషన్ కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని, రేపటినుండి స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికై 1:3 నిష్పత్తి ప్రకారం అభ్యర్థుల ఫోన్లకు ఎస్ఎంఎస్ ద్వారా అందిన సమాచారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్కు హాజరు కావాలని బుధవారం సాయంత్రం డిఇఓ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పారిశుద్ధ్యం పై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలి

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**-స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి ) :**



పారిశుద్ధం పై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మహాత్మ జాతిపిత సమాజంలోని ప్రతి ఒక్కరూ పరిశు భ్రతను పాటించాలని ఆశయ మేరకే ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే, గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పారిశుద్ధంపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అధికారులు, కార్మికులు పారిశుధ్య నిర్వహణపై బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తున్న కార్మికుల యొక్క ఆరోగ్యం పట్ల ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకోవడమే గాక వారికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మెన్ ఎడమ సత్యం, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్ ఎజాజ్, నాయకులు వైద్యులు యశోద, విజయ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

**-అరవైశ్య సంఘం నాయకుడు దాచేపల్లి వేణుగోపాల్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 2( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



సమాజంలో ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని ఆర్యవైశ్య నాయకులు పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలన బుధవారం గ్రామపంచాయతీ ఆవరణ లో ఆర్యవైశ్య సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయలలో జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి వేణుగోపాల్, ప్రవీణ్ కుమార్, వెంకటరమణ, బద్రీనారాయణ,సాయికుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఉస్మాన్,దానం బాలరాజు,మాధవులు,షేక్ ముబారక్,రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.